విశాలాంధ్ర

తిరుపతి జిల్లా
చిత్తూరు జిల్లా
శనివారం 9 డిసెంబర్ 2023 8పేజీలు

తుఫాను బాధితులకు ముఖ్యమంత్రి ఆపన్న హస్తం

కోరిన వెంటనే స్పందించి ఆర్థిక సాయం - కలెక్టర్‌ను ఆదేశించిన ముఖ్యమంత్రి

ఇరువురికి లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించిన జిల్లా యంత్రాంగం

విశాలాంధ్ర - వాకాడు : మిచౌంగ్ తుఫాన్ వల్ల పంటలు నష్ట పోయిన బాధితులతో ముఖాముఖి కార్యక్రమంలో శుక్రవారం తిరుపతి జిల్లా వాకాడు మండలం బాలిరెడ్డి పాలెం పర్యటనలో ముఖ్యమంత్రిని ఆర్థిక సాయం కోరిన ఇరువురు మహిళలకు వెంటనే మానవత్వంతో స్పందించిన ముఖ్యమంత్రి ఆర్థిక సాయం అందించాలని తిరుపతి జిల్లా కలెక్టర్‌ను ఆదేశించగా ఇరువురికి లక్ష చొప్పున జిల్లా యంత్రాంగం తరపున ఆర్థిక సాయం అందించిన తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ డి.కే.బాలాజీ. ఆర్థిక సాయం అందిన వారిలో 1) పి.రమణమ్మ 51సం.లు, లేట్ గోపాలయ్య కుటుంబ యజమాని మరణించడంతో కుటుంబ ఆర్థిక పరిస్థితి సరిలేదని ఆదుకోవాలని ముఖ్యమంత్రిని కోరగా సత్వరమే స్పందించిన సిఎం తిరుపతి జిల్లా కలెక్టర్ కే వెంకట రమణారెడ్డిని ఆర్థిక సాయాన్ని అందచేయాలని ఆదేశించారు. 2. ఐ. కవిత లేట్ భాస్కర్ కుటుంబ యజమాని మరణించడంతో కుటుంబం ఆర్థిక పరిస్థితి సరిలేదని ఆదుకోవాలని ముఖ్యమంత్రి కి విన్నవించగా సిఎం తక్షణ సహాయం అందించాలని జిల్లా కలెక్టర్ ని ఆదేశించిన నేపథ్యంలో వారి సూచనల మేరకు జిల్లా జాయింట్ కలెక్టర్ డికే బాలాజి సదరు ఇరువురు మహిళలకు లక్ష రూపాయల వంతున చెక్కులను అందచేశారు.

తుఫాను బాధితును అదుకోండి

----- నక్కలవారి కండ్రిగను సందర్శించిన సీపీఐ నారాయణ -----

విశాలాంధ్ర- చిల్లకూరు : చిల్లకూరు మండలం కోట క్రాస్ రోడ్డు వద్ద నున్న నక్కలవారి కండ్రిగను సీపీఐ జాతీయ కార్యదర్శి కే.నారాయణ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.రామానాయుడు సందర్శించారు. మిచౌంగ్ తుఫాన్ భీభత్సంతో ఆ ప్రాంతం నీట మునిగింది. అక్కడున్న నివాసితులు తమ వస్తువులన్నీ నీళ్లలో కొట్టుకుపోయి తినేందుకు తిండి, కట్టుకునేందుకు బట్టల్లేకుండా అల్లాడుతుండడం చూసి ఆయన పాలకులు, అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వంతో చర్చించి పరిహారం అందేలా కృషి చేస్తామన్నారు. ఆయన వెంట సీపీఐ తిరు పతి, నెల్లూరు జిల్లాల కార్యదర్శులు మురళి, దామా అంకయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు సీహెచ్. ప్రభాకర్, జరమాల గురవయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నెల్లూరు జిల్లా కన్వీ నర్ షానవాజ్, తిరుపతి జిల్లా నాయకులు సీవీఆర్. కుమార్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జీ. శశి కుమార్, చిల్లకూరు మండల కార్యదర్శి గుండాల రమేష్,ఏఐవైఎఫ్‌జిల్లాఉపాధ్యక్షులుచల్లావెంకటేశ్వర్లు,గీతాభాస్కర్,మురళి,అన్వేష్,సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు

పెండింగ్ క్లైయిమ్‌ల పరిష్కారంపై

దృష్టి పెట్టండి

రాజకీయ పార్టీల ఫిర్యాదులను తక్షణమే పురస్కరించాలి

జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ - పోలా భాస్కర్

విశాలాంధ్ర -చిత్తూరు: గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ల ప్రతినిధులు బి ఎల్ ఏ లను నియామకం చేపట్టాలని , జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ పోలా భాస్కర్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా సచివాలయం లోని సమావేశ మందిరంలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ-2024 పై జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తో కలసి ఏఈఆర్‌ఓ లు, తహశీల్దార్లు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీ ల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పోలా భాస్కర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం నియమ నిబంధనల మేరకు ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ 2024 ప్రక్రియకు సంబంధించి సంబంధిత ఈఆర్‌ఓ లు, ఏఆర్‌ఓ లు, తహశీల్దార్లు, బిఎల్‌ఓ లు ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని తెలిపారు. క్షేత్ర స్థాయిలో క్లెయిముల పరిష్కారంలో బిఎల్‌ఓ లు, బిఎల్‌ఏ లు సమన్వయంతో పని చేయడం ద్వారా బూత్ స్థాయిలోనే సమస్యల పరిష్కారం జరుగుతుందన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు బిఎల్‌ఏ లను నియామకం కొరకు జాబితాలను ఎన్నికల అధికారికి సమర్పించాలన్నారు. ఓటర్ల జాబితా తయారీ పై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. యువ ఓటర్ల నమోదు ప్రక్రియలో జిల్లా మెరుగైన స్థానంలో కలదని, ఇందుకు సంబంధించి

2లో

అన్నదాతకు కడుపు 'కోత'

5,602 ఎకరాల్లో పంట నష్టం

1,520 ఎకరాల్లో ఇసుక మేటలు

విశాలాంధ్ర-తొట్టంబేడు : మిచౌంగ్ తుఫాను అన్నదాతనకు కడుపు 'కోత' మిగిల్చింది. వేలాది ఎకరాల్లో పంటను మింగేసింది. వందలాది ఎకరాల్లో ఇసుక మేటలు నింపింది. పంట చేతికి వచ్చే వేళ కొన్ని చోట్ల... నారు దశలో కొన్ని చోట్ల వర్షం పాలు కావడంతో

2లో

పైసలు ఉంటేనే పశువైద్యం ...!

జిల్లా లో సుమారు ఏడాదిగా మందుల కొరత - ప్రయివేటు మందుల షాపుల్లో కొనాల్సిందే

ప్రభుత్వం నిధులు మంజూరు లో జాప్యం - వెదురుకుప్పం లో పాడి రైతుల గగ్గోలు

విశాలాంధ్ర-వెదురుకుప్పం: పైసలు ఉంటేనే పశువైద్యం.ప్రభుత్వ పశువైద్యశాలల్లో మందుల కొరత తో పాడి పశువులు ఇతర మూగ జీవాలు వైద్యానికి దూరమవుతున్నాయి. సకాలంలో వైద్యం అందక అంతు చిక్కని వ్యాధులతో మృత్యువాత పడుతున్నాయి .దీంతో పాడి రైతులు పరిస్థితి దారుణంగా తయారవుతోంది.క్షేత్రస్థాయి వైద్యాధి .కారులు ప్రైవేటు మెడికల్ షాపులకు చీటీలు రాసి చేతులు దులుపుకుంటున్నారు. ప్రైవేటు మందుల షాపుల్లో కొనలేక పశువులకు వైద్యం దూరం చేస్తున్న పరిస్థితిపై విశాలాంధ్ర ప్రత్యేక కథనం.. చిత్తూరు జిల్లాలో ఏరియా వెటర్నరీ హాస్పిటల్ లు 14,వెటర్నరీ డిస్పెన్సరీస్ 68 ,రూరల్ లైవ్ స్టాక్ యూనిట్స్ 77, గ్రామ సచివాలయ మరియు ఆర్ బి కే ల పరిధిలో 496 సెంటర్లు ఉన్నాయి.ఈ క్రమంలో జిల్లా వ్యాప్తంగా అధికారిక లెక్కల ప్రకారం 5,40,397 పాడి ఆవులు ఉన్నాయి.అలాగే 4910 ఎద్దులు,5,0182 గొర్రెలు ,2,08,018 మేకలు,1,03,20,845 కోళ్లు, 1821 బాతులు ,తదితర జంతువులు ఉన్నాయి. మందుల కొరత ఇలా..... జిల్లాలోని గ్రామీణ పశువైద్యశాలల్లో మందుల కొరత సుమారు ఏడాది గా కొనసాగుతోంది.వైద్యాధికారులు వైద్యానికి వెళ్లే పశు యజమానులకు మందుల కోసం చీటీలు రాసి ప్రయివేటు మందుల షాపులకు పంపిస్తున్న పరిస్థితి నెలకొందని వాపోతున్నారు.మందులు కొనలేక పశువులను వైద్యానికి దూరం చేస్తున్నా రు.దీంతో రోగాల బారిన పడి పశువులు మృత్యు వాత పడుతున్నాయి.ప్రధానంగా పాడి రైతులు జీవనాధారం కోల్పోతున్నారు. సకాలంలో పశువులకు,పక్షుల జాతికి వేయాల్సిన వ్యాధినిరోధక టీకాలు

2లో

ఆశా కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కలెక్టరేట్ ఎదుట ఆశా కార్యకర్తలు ధర్నా - పోలీసులు కార్యకర్తల మధ్య తోపులాట ఉద్రిక్తత

విశాలాంధ్ర -చిత్తూరు: తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందని నిరసిస్తూ శుక్రవారం ఆశా కార్యకర్తలు చేపట్టిన కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తత పరిస్థితికి దారితీసింది. కలెక్టర్ ముట్టడి సమాచారం అందుకున్న పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆశా కార్యక ర్తలు కలెక్టరేట్ ప్రధాన గేటు వద్ద రోడ్డుపై పనుకుని ఆందోళన చెప్పడంతో పోలీసులు వారిని నివారించడానికి ప్రయత్నించడంతో ఇరు వర్గాల మధ్య వాదోపవాదనలు తోపులాటలు చోటు చేసుకోవడంతో కొంతసేపు ఉద్రిక్తత నెలకొంది. ఈ సందర్భంగా ఈ ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య , సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి యస్ .నాగరాజు లు మాట్లాడుతూ ఆశా కార్మికుల సమస్యల పరిష్కరించి వేతనాలు పెంచాలని ఉద్యోగ భద్రత కల్పించి పని భారం తగ్గించాలని అనేక డిమాండ్లతో ప్రభుత్వాన్ని కోరుతున్న స్పందించలేదన్నారు. అందువలన

2లో

ఆశా కార్మికుల సమస్యల పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి) రాష్ట్ర సమితి పిలుపు మేరకు కలెక్టరేట్ ముట్టడికి పిలుపు నివ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 45000 పైచిలుకు ఆశా కార్మికులకు పని చేయుచున్నాము .సమస్యలు ఉన్నప్పటికీ గ్రామస్థాయిలో పట్టణాల్లో ప్రతి ఇంటికి తిరిగి ప్రజల్ని అనారోగ్యం బారిన పడకుండా అప్రమత్తం చేస్తూ గర్భవతుల్ని సంరక్షిస్తూ చూసుకుంటూ తల్లి బిడ్డలను క్షేమంగా చూసుకుంటూ ఆశాలో నిరంతరం రేయి పగులు పనిచేస్తున్నారు ,2017 నుంచి లెప్రసీ , టి బి , సర్వే చేసిన డబ్బులు కూడా బకాయిలు ఉన్నాయి. ఆశా కార్యకర్తలకు సంక్షేమ పథకాలు వర్తింపచేయాలి, ఉద్యోగ భద్రత కల్పించి పనిబారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుజాత, గీత ,చందామరి, , ఏఐటీయూసీ నగర పట్టణ కార్యదర్శి దాసరి చంద్ర , వర్కింగ్ ప్రెసిడెంట్ కే.రమాదేవి, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు ఉషారాణి, మాధవి, మమత, దివ్యభారతి ,ఆరంజి ,పద్మజా, పవిత్ర, సలీనా, లక్ష్మి, గ్రీన్ అంబాసిడర్ జిల్లా కార్యదర్శి గోవిందు స్వామి ,యువజన సమైక్య నాయకులు బాలాజీ రావు ఆశా కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొన్నారు .అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారికి వినతి పత్రం సమర్పించారు.

పైసలు ఉంటేనే పశువైద్యం ...!

(మొదటి పేజీ తరువాయి) అందడం లేదని ఆరోపణలున్నాయి.ప్రతి నాలుగు నెలలకు ఒకసారి మందులు సరఫరా చెయ్యాల్సిన ప్రభుత్వం నుంచి బడ్జెట్ కేటాయించక పోవడం తో కొరత దుస్థితి నెలకొందని ఆశాఖ అధికారులు చెబుతున్నారు. పశు సంవర్ధక శాఖ లో మందుల కొరత కొనసాగుతున్న నేపధ్యంలో ప్రభుత్వం మందుల సరఫరా కు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.ఇటీవల వెదురుకుప్పం మండల సర్వసభ్యసమావేశం లో ప్రజా ప్రతినిధులు పశు వైద్యశాలల్లో మందుల కొరత పై ధ్వజమెత్తారు. పశువులు ఉన్నపళంగా చనిపోతున్నాయని వైద్యాధికారుల ను నిలదీశారు.శుక్రవారం మండల కేంద్రం లోని పశు సంవర్ధక ప్రాంతీయ సంచాలకుల ప్రధాన వైద్య శాలలో మందుల కొరత పై పాడి రైతులు వాగ్వాదానికి దిగారు.ఇలాంటి పరిస్థితులు జిల్లా లో మరికొన్ని ప్రాంతాల్లో కొనసాగుతోందని సమాచారం.కొన్ని ప్రాంతీయ పశువైద్యశాలల్లో వైద్యులు మందులు కొనుగోలు కు దాతలు ముందుకు రావాలని అభ్యర్దిస్తుండడం కొసమెరుపు.పశువైద్యశాలల్లో మందుల కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇదే విషయమై జిల్లా సంయుక్త సంచాలకులు ప్రభాకర్ వివరణ కోరగా..సాధారణం గా జిల్లా లో పశు వైద్యశాలలకు నాలుగు నెలలకు ఒకసారి మందులు సరఫరా చేయడం జరిగేది,అయితే ఈ ఏడాది నిధుల కేటాయింపు ఆలస్యం అయింది.దీంతో మందుల కొరత ఉన్న మాట వాస్తవమే.మరో పది రోజుల్లో మందులు సరఫరా చేసి సమస్యలేకుండా పశు వైద్యం అందించేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు.

దృష్టి పెట్టండి

(మొదటి పేజీ తరువాయి) అందిన క్లెయిములను నిర్ణీత గడువు లోపు పరిష్కరించాలన్నారు. ఏఈఆర్ఓ లు వారి పరిధిలో గల ఓటు హక్కును నమోదు చేసుకోని అర్హులు ఉన్న ప్రాంతాలను గుర్తించి వారి ఓటు హక్కును నమోదు చేసే విషయం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి క్షేత్ర స్థాయిలో పర్యటించి ఓటు నమోదు ప్రక్రియ పై అవగాహన కార్యక్రమాలను ముమ్మరం చేయాలన్నారు. అందిన ప్రతి క్లెయిమును క్షుణ్ణంగా పరిశీలించేందుకు బిఎల్ఓ లు ఇంటింటికీ వెళ్ళి పరిష్కరించేలా, నాణ్యతతో క్లెయిముల పరిష్కారం ఉండాలని తెలిపారు. మరణించిన, వలస వెళ్ళిన వారి ఓట్లను జాబితా నుండి తొలగించే విషయంలో ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటించి సంబంధిత పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం పరిష్కరించాలన్నారు. ఇందుకు సంబంధించిన రికార్డు లను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. బల్క్ గా వచ్చే క్లెయిముల పరిష్కారంలో త్రిసభ్య కమిటీ పరిశీలించిన అనంతరం కమిటీ నిర్ణయం మేరకు చర్యలు చేపట్టాలన్నారు. రాజకీయ పార్టీ ల ప్రతినిధుల సందేహాలను నివృత్తి చేస్తూ అభ్యర్థనలను పరిష్కరిస్తామన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ మాట్లాడుతూప్రత్యేక ఓటర్ల జాబితా సవరణలో భాగంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలోని 7 నియోజకవర్గాలలో మొత్తం 15,49,152 మంది ఓటర్లు ఉన్నారని, ఇందులో 7,63,671 మంది పురుషులు, 7,81,887 మంది స్త్రీ ఓటర్లు, 108 మంది ట్రాన్స్ జెండర్లు, 3,486 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని, 1,762 పోలింగ్ స్టేషన్ లకు 1,762 బిఎల్ఓ లను, ప్రతి 10 పోలింగ్ స్టేషన్ లకు ఒకరు చొప్పున 176 సూపర్ వైజర్ లను నియమించడం జరిగిందన్నారు. వీరితో పాటు 422 మంది వి ఆర్ ఓ లు, 74 మంది వి ఆర్ ఏ లను, 1,025 మంది గ్రామవార్డ్ సచివాలయ సిబ్బందిని నియమించామన్నారు. పోలింగ్ స్టేషన్ ల వారీగా రాజకీయ పార్టీల అభ్యర్థన మేరకు బి ఎల్ ఏ లను ఏర్పాటు చేశామన్నారు. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ లో భాగంగా 10 అక్టోబర్ 2023 న ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేశామని, ఇందులో అభ్యంతరాల స్వీకరణకు 27 అక్టోబర్ 2023 నుండి 09 డిసెంబర్ 12 వరకు సమయం ఇవ్వడం జరిగిందన్నారు. నవంబర్ 4, 5, డిసెంబర్ 2, 3 తేదీలలో ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పుల పై ప్రత్యేక క్యాంపెయిన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఓటర్ల జాబితా సవరణను పారదర్శకంగా చేసి 05 జనవరి 2024 న తప్పులు లేని తుది జాబితాను విడుదల చేయడానికి కృషి చేస్తామన్నారు. క్లెయిమ్ లను స్వీకరించడం జరుగుతున్నదని, వీటిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతున్నదన్నారు. జనవరి 1, 2024 నాటికి 18 సం. లు నిండే యువత ఓటరుగా నమోదు చేసుకునేందుకు కళాశాల యందు స్వీప్ యాక్టివిటీ నిర్వహిస్తున్నామన్నారు ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, ఇంచార్జ్ డిఆర్ఓ శివయ్య, చిత్తూరు, నగరి, పలమనేరు ఆర్డిఓ లు చిన్నయ్య, సుజన, మనోజ్ కుమార్ రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ భవానీ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీ ప్రసన్న, టిడిపి ప్రతినిధులు పులివర్తి నాని, దొరబాబు, మురళి మోహన్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ప్రతినిధి పరదేశి, సిపిఎం ప్రతినిధి గంగరాజు, బిజెపి ప్రతినిధి అట్లూరి శ్రీనివాసులు, వైఎస్ఆర్సిపి ప్రతినిధి ఉదయకుమార్, ఇతర గుర్తింపు పొందిన పార్టీల ప్రతినిధులు, తహశీల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అన్నదాతకు కడుపు 'కోత'

(మొదటి పేజీ తరువాయి) అన్నదాత భోరు మంటున్నారు. ప్రకృతి ప్రకోపంతో నష్ట పోయిన రైతన్న తన గోడు ఎవరికి చెప్పుకో వాలో తెలియక ఆందోళన చెందుతున్నాడు ,బంగాళాఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుఫానుతో తూర్పు మండలాల్లో మూడు రోజుల పాటు భారీ వర్షం కురిసిన సంగతి తెలిసిందే. ఈ వర్షం అన్నదాతకు సంతోషం కలిగించినా... చాలా మంది రైతులకు కన్నీరు మిగిల్చింది. మిచౌంగ్ తుఫాను ఫలితంగా శ్రీకాళహస్తి వ్యవసాయశాఖ డివిజనులో ఇప్పటి వరకు 87 గ్రామాల పరిధిలో 5,602 ఎకరాల్లో పంట నష్టం సంభవించినట్లు వ్యవసా యశాఖ ప్రాథమికంగా నిర్ధారించింది. ఇక 1,520 ఎకరాల్లో ఇసుక మేటలు వేసినట్లు అధికారులు గుర్తించారు. మండలాల వారీగా పరిశీలిస్తే శ్రీకాళహస్తి మండలంలో 25గ్రామాల్లో 538 హెక్టార్లు, తొట్టంబేడులో 15గ్రామాల్ల 410 హెక్టార్లు, ఏర్పేడులో 12 గ్రామాల్లో 45హెక్టార్లు, కేవీబీపురంలో 12గ్రామాల్లో 691 హెకార్లు, బుచ్చినాయుడుకండ్రిగలో 23 గ్రామాల్లో 557 హెక్టార్లలో పంట నష్టం సంభవించినట్లు వ్యవసాయశాఖ నిర్ధారించింది. ఇక పంటల వారీగా పరిశీలిస్తే... వరి నారు 177 హెక్టార్లు, వరి పంట 1,052 హెక్టార్లు, వేరుశనగ 214హెక్టార్లు, మినుము 4హెక్టార్లలో పంట దెబ్బతిన్నట్లు అధికారు నివేదికలు చెబుతున్నాయి. కాగా కాళంగి జలాశయం కింద, స్వర్ణముఖినది పరీవాహక ప్రాంతంలో రైతులు పంట ఎక్కువగా నష్టపోయినట్లు అధికారులు చెబుతున్నారు.

ఏఐటియుసి తిరుపతి జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయండి

------ ఏ ఐ టి సి నియోజకవర్గ కార్యదర్శి.చంద్రబాబు పిలుపు ------

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : ఈనెల 17 18 19 శ్రీకాళహస్తిలో జరిగే తిరుపతి జిల్లా ప్రథమ మహాసభలకు బిల్డింగ్ కార్మికులు ఆశ వర్కర్లు. అంగనవాడి. వ్యవసాయ. ఆటో. హమాలి. పంచాయతీ. గ్రీన్ అంబాసిడర్. తదితర రంగాలలో పనిచేస్తున్న నియోజకవర్గం లో ఉన్న కార్మికు లందరూ ఈ మహాసభలకు పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు బిల్లింగ్ కార్మిక నాయకులు టీ.కోటేశ్వరరావు మాట్లాడుతూ .కార్మికులకు కేటాయించిన నిధులను కార్మికులకు ఖర్చు చేయాలని అన్నారు ఈ మహాసభలో కార్మికులకు చాలా విలువైనవని కావున వరదయ్యపాలెం మండలంలో ఉన్నటువంటి బిల్డింగ్ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సిపిఐ మండల కార్యదర్శి కతారి తరుణ్ కుమార్ మాట్లాడుతూ స్థానిక శ్రీసిటీ పరిశ్రమంలో గల కార్మిక హక్కులను ఉల్లంఘిస్తున్నారు ఇస్తున్నారు. అన్ని రంగాలలో పనిచేస్తున్న కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర రాష్ట్ర గవర్నమెంట్ ప్రభుత్వాలు చూపిస్తున్న వ్యతిరేక విధానాల పైన ఈ యొక్క మహాసభ మారింది కావున ఈ మనలో ఉన్నటువంటి అన్ని రంగాల కార్మికుల మహాసభలకు హాజరై జయప్రదం చేయాలని కోరుచున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో సత్య వేడు నియోజకవర్గ ఏఐటీయూసీ ఉపాధ్యక్షులు కే.చంద్ర. సహాయ కార్యదర్శి టీ. నాగార్జున ఏఐటీయూసీ నాయకులు మురళి పాల్గొన్నారు.

ఆర్టీసీలో ప్రయాణం చేసి బహుమతులు అందుకున్న ప్రయాణికులు

విశాలాంధ్ర -పుంగనూరు: పట్టణంలోని ఆర్టీసీ డిపో ప్రయాణికులను ఆకర్షించే విధంగా వినుత రీతిలో ఏర్పాటు చేసిన లక్కీ డ్రాప్ లో భాగంగా పుంగనూరు టు రాయచోటి మార్గంలో 11వ నెల ఒకటో తేదీ నుండి 30వ తేదీ వరకు రాయించినవాళ్లు లక్కీ డ్రా శుక్రవారం రోజున తీయడం జరిగింది అందులో పుంగనూరుకు చెందిన నూరుల్లా బేగ్ మొదట బహుమతికి ఎంపిక కాగా రెండవ బహుమతి పలమనేర్ కు చెందిన సీఎం సుధాకర్ ఎంపిక కావడం జరిగింది వీరికి డిపో మేనేజర్ సుధాకర్ ఆర్టిసి అభివృద్ధి కమిటీ చైర్మన్ జయరాం రెడ్డి మద్దూర్ వైఎస్ఆర్సిపి ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కరీముల్లా అందించడం జరిగింది బహు మతులు అందుకున్న ఇరువురు మాట్లాడుతూ ఆర్టీసీలో ప్రయాణిం చినందుకు ఈ బహుమతి ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు స్థానికులు ఆర్టీసీలోనే ప్రయాణించాలని మీ గమ్యస్థానాలకు ఎలాంటి ప్రమాదం లేకుండా ఆర్టీసీ చేర్చడం జరుగుతుందన్నారు డిపో మేనేజర్ సుధాకర్ అయ్యా మాట్లాడుతూ ఆర్టీసీలో ప్రయాణించి లక్కీ డ్రా సద్వినియోగం చేసుకుని బహుమతులు పొందాలని కోరడం జరిగింది.

మంచి పుస్తకం వందమంది స్నేహితులతో సమానం

విశాలాంధ్ర - గంగవరం:మంచి పుస్తకం వందమంది స్నేహితులతో సమానమని తెలుగు సాహిత్య సంస్కృతి సమితి అధ్యక్షులు తులసీనాతం నాయుడు అన్నారు. శుక్రవారం స్థానిక కస్తూరిబా పాఠశాల విద్యార్థులకు గ్రంథాలయ పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థుల దశ నుండీ పాఠ్య పుస్తకాలతో పాటు ఇతర పుస్తకాలు చదవండి వేసినంగా మార్చు కోవాలన్నారు. విద్యా శాఖ అధికారి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఖతలు, పద్యాలు జీవితం మార్చుటాయాన్నారు. దీనీతో వ్యక్తి వికాశం పెరుగు తొంద న్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోషణ అభియాన్ అందజేత

విశాలాంధ్ర - పలమనేరు : కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నివర్తిస్తున్న పోషణ అభియాన్ కార్యక్రమం పలమనేరు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న నీలకుంటలో ఐసిడిఎస్ అంగన్వాడి టీచర్ రాధమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టికాహారం గుడ్లు, పాలు, వంట సామాగ్రి పరికరాలను నీలకుంటలో ఉన్న ఐసిడిఎస్ కార్యాలయం అంగన్వాడి సెంటర్లో అందజేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాధమ్మ మాట్లాడు తూ... ప్రతి ఒక్క గర్భవతి, బాలింత ఈ పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటూ పిల్లల సంరక్షణ కూడా ఎంతో ఉపయోగ పడుతుందని సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడి సెంటర్ పరిధిలో ఉన్న గర్భవతులు బాలింతలు పాల్గొని ప్రతినెల రాధమ్మ చేస్తున్న సేవలు తమకు అన్ని విధాలగా అందిస్తున్నారని తెలిపారు.

నేడు జరిగే జాతీయ లోక్ అదాలత్ ను

విజయవంతం చేయండి

---- సీనియర్ సివిల్ కోర్టు జడ్జ్ శ్రీనివాసరావు స్పష్టం ----

విశాలాంధ్ర - పలమనేరు :పట్టణ సమీపంలోని సీనియర్ సివిల్ కోర్ట్ మరియు జూనియర్ సీవిల్ కోర్ట్ ల నందు జాతీయ మెగాలోక్ అధాలత్ ను శనివారం ఉదయం 10.30 గంటలకు జరుగుతుందని ఈ జాతీయలోక్ అదాలత్ ను కక్షిదారులు న్యాయవాదులు పోలీసులు కలసి విజయవంతం చేసేందుకు తోడ్పడాలని సబ్ కోర్ట్ జడ్జ్ శ్రీనివా సరావు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన విలేక రులతో మాట్లా డుతూ... పట్టణ పరిధిలోని సీనియర్ సివిల్ కోర్టు, జూనియర్ కోర్టు నందు జాతీయలోక్ అదాలత్ ను శనివారం చేపడు తున్నమన్నారు. ఇందులో ఎన్నో.ఏళ్లుగా పెండింగ్లో ఉన్నపలు కేసుల ను న్యాయ వాదులు పోలీసులు సమన్వయంతో కలిసి కేసుల పరిష్కా రానికి తమ వంతు కృషి చేయాలని ఆయన కోరారు.

సత్రాలలో పనిచేస్తున్న టీటీడీ కాంట్రాక్ట్ కార్మికులందరినీ విధుల్లోకి తీసుకోవాలి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి బైరాగి పట్టెడలో గల ఏఐటియుసి జిల్లా కార్యాలయంలో టిటిడి కాంట్రాక్ట్ కార్మికులు గోవిందరాజ సత్రాలలో పనిచేస్తున్న 54 మందితో సమావేశం జరిగింది. ఈ సమావేశం కు ముఖ్య అతిథులుగా ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి ఎన్.డి.రవి ఏఐటియుసి జిల్లా ఆఫీస్ బేరర్స్ సిహెచ్ శివకుమార్.చంద్రశేఖర్ రెడ్డి లు హాజరై ప్రసంగించారు .ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ టీటీడీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులలో ఏ ఒక్కరిని పనిలో నుండి ఆపిన ఏఐటీయూసీ చూస్తూ ఊరుకోదని వారి పక్షాన నిలబడి వారిని విధుల్లోకి తీసుకునేంతవరకు పోరాటం సాగిస్తుంది అని వారు అన్నారు గోవిందరాజ స్వామి సత్రాలలో పనిచేస్తున్న 54 మందిని అకస్మాత్తుగా విధుల్లోకి తొలగించడం చాలా దుర్మార్గమని వారందరినీ ఎక్కడో ఒక దగ్గర పని కల్పించాలని ఉపాధి పోగొట్టడం సరైనది కాదని వారు అన్నారు. కాంట్రాక్టర్ భాస్కర్ నాయుడు వీరందరినీ ఎక్కడో ఒక దగ్గర పని కల్పించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు జరుగుతాయని అలాంటి పరిస్థితి టీటీడీలో తీసుకురావడం సరైనది కాదని గతంలో సులభ సంస్థలో పనిచేస్తున్న వారందరిని మీ అవసరాల కోసం టీటీడీ కాంట్రాక్ట్ వర్కర్స్ గా తీసుకొని ఇప్పుడు అర్ధాంతరంగా ఆపివేయడం ఏంటని వారు ప్రశ్నించారు ఇలాంటి అన్యాయాలు కాంట్రాక్టర్ చేస్తున్న టీటీడీ అధికారులు చూస్తూ మాకెందుకులే అని ఉండటం సరైనది కాదని టీటీడీ చైర్మన్ ఈవో జోక్యం చేసుకొని 54 మంది కుటుంబాలు రోడ్డుమీద పడకుండా చూడా ల్సిన బాధ్యత వీరిపై కూడా ఉంది అనేవారు అన్నారు.కనుక వీరందరుని విధుల్లో చేర్చుకోవాలని లేనిపక్షంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాట కార్యక్రమాలకు రూపకల్పన చేయడం జరుగుతుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు ద్రాక్షాయిని. అరుణ. గంగు లమ్మ .గీత. సరిత. వనజ. గీత. శివమ్మ. వెంకటరత్నమ్మ.జ్యోతి. లక్ష్మమ్మ .సరిత. అమ్ములు. మరియు కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

అఖిల భారత దళిత గిరిజనుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా కోగిల ఉదయ్

విశాలాంధ్ర - తొట్టంబేడు : అఖిల భారత దళిత గిరిజనుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా కోగిల ఉదయ్ నియమితులయ్యారు. అఖిల భారత దళిత గిరిజనుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడి గా తొట్టంబేడు మండలం, లింగమనాయుడు పల్లి పంచాయతి లోని కురవకనేరి గ్రామానికి చెందిన కోగిల ఉదయ్ నియమితులయ్యారు. ఆ సంఘం జిల్లా స్థాయి సమావేశం శుక్రవారం తిరుపతి పట్టణం లోనీ ఆ సంఘ కార్యాలయంలోజరిగింది. ఈ మేరకు సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గంధం చంద్రశేఖర్ అధ్యక్షతన మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కోగిల ఉదయ్ ను ఎన్నుకుంటు ఏకగ్రీవ తీర్మానం చేశారు. అనంతరం కోగిల ఉదయ్ మాట్లాడుతూ దళిత గిరిజనుల హక్కులు, వారి అభివృద్ధి దిశగా ముందుకు వెలతా నని, దళిత గిరిజనుల బిడ్డలను జాత్యాహంకార పీడన నుంచి విముక్తి చేయడంతో పాటు రాజ్యాధికారం వైపు అడుగులు వేసేందుకు తనవంతు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేశారు.

ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించిన జడ్పీ చైర్మన్

విశాలాంధ్ర -పలమనేరు : స్థానిక పట్టణంలోని జాతీయ రహదారి ప్రక్కన ఉన్న ఎంపిడిఓ కార్యాలయాన్ని శుక్రవారం మధ్యాహ్నం ఆకస్మికంగా సందర్శించి పలు రికార్డులు రిజిస్టర్ లను జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు అలియాస్ వాసు తనిఖీచేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. .అందుబాటులో వున్న ప్రజా ప్రతినిధులు మండల స్థాయి అధికారులతో అభివృద్ది పనులు సంక్షేమ పథకాలు పై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలమనేరు మునిసిపల్ చైర్మన్ చాముండేశ్వరి మండి సుధా,ఎంఈఓ లీలారాణి, తదితరులు పాల్గొనినారు.

మానవ హక్కులను పరిరక్షించడం అందరి బాధ్యత

విశాలాంధ్ర - కార్వేటినగరం: కార్వేటి నగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ విభాగము , రాజనీతి శాస్త్ర విభాగము సంయుక్తంగా అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం లో భాగంగా" మానవ హక్కుల పరిరక్షణ" మీద అవగాహన కార్యక్రమము నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ విజయులు రెడ్డి మాట్లాడుతూ హక్కులతో పాటు బాధ్యతలు తెలుసుకొని ప్రవర్తించాలన్నారు. మానవ హక్కుల సార్వత్రిక తీర్మానాన్ని గురించి రాజనీతి శాస్త్ర విభాగాధిపతి ఎస్ కార్తీక్ తెలియజేశారు. భూమిపై పుట్టిన ప్రతి మనిషికి స్వతంత్రంగా జీవించేందుకు కొన్ని హక్కులు ఉంటాయని, కొన్ని సందర్భాలలో సమాజం కూడా ఈ హక్కులను హరించి వేస్తుందని, కనుక మానవ హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ధనంజయ రెడ్డి తెలియజేశారు. అనంతరము విద్యార్థులు అందరి చేత మానవ హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ బాలసుబ్రమణ్యం ఆచారి, డాక్టర్ హరిబాబు, లావణ్య, భార్గవి, విశ్వనాధ రెడ్డి, జోగి ప్రసాద్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

గురజాల జగన్ మోహన్

40 లక్షల విరాళం

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలో ప్రజా హిత అవసరాల కోసం నిర్మాణంలో వున్న కైలాస ధామం స్మశాన వాటికకు అత్యాధునిక ఎలక్ట్రికల్ అథారిటీ బర్నింగ్ మిషన్ కు 40 లక్షలను జి జె ఎం చారిటబుల్ ఫౌండేషన్ చైర్మన్ గురుజాల జగన్మోహన్ శుక్రవారం అందజేశారు .జిల్లా తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు పులివర్తి నాని ,మాజీ ఎం ఎల్ సి దొరబాబు ఆధ్వర్యంలో నిర్వాహకులకు 40లక్షలు రూపాయలు భూరివిరాళాన్ని ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ హేమలత ,తెలుగుదేశం నాయకులు, ఆర్యవైశ్య సభ్యులు,లయన్స్ క్లబ్ సభ్యులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సుధీర్ రెడ్డిని ఆశీర్వదించండి

-బొజ్జల రిషితా రెడ్డి

విశాలాంధ్ర-(శ్రీకాళహస్తి: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని ఆశీర్వదించాలని ఆయన సతీమణి బొజ్జల రిషితారెడ్డి కోరారు. 'ఇంటింటికీ మీ బొజ్జల' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆమె శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలోని 34వ వార్డులో పర్యటించారు. బొజ్జల రిషితారెడ్డికి స్థానికులు ఘన స్వాగతం పలికారు. ఆమె ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇందులో బొజ్జల బృందమ్మ కూడా పాల్గొని ఇంటింటికీ తిరుగుతూ శ్రీకాళహస్తిలో గోపాలన్న పాలన తీసుకు రావడానికి ప్రజలు సహకరించాలని కోరారు. ప్రజలు స్వేచ్ఛగా బతకాలంటే తెలుగుదేశం ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. అందుకే గోపాలన్న బిడ్డని ఆశీర్వదించమని ప్రజలను కోరారు. శ్రీకాళహస్తి లో అరాచకాలు తగ్గాలంటే సుధీర్ రావాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు విజయకుమార్, క్లస్టర్ ఇంచార్జి కంఠా రమేష్, యూనిట్ ఇంచార్జి ఆర్ముగం, వార్డు ఇంచార్జి మురళి రెడ్డి, శివారెడ్డి, వెంకటరమణ, హరిబాబు, ముని రాజా, ఢిల్లీ, జగన్, భాస్కర్, సుబ్బారెడ్డి, యం యస్ రెడ్డి, వెంకటసుబ్బా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

"ఫార్మకోవిజిలెన్స్ మెడికేషన్ సేఫ్టీ" అనే అంశంపై 7వ

వర్క్ షాప్ విజయవంతం

విశాలాంధ్ర -తిరుపతి: శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్). శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల ఫార్మకాలజీ విభాగం ఆధ్వర్యంలో 8.12.2023వ తేది శుక్రవారం ఉదయం 9.00గంటలకు శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల లెక్చర్ గ్యాలరీ 2 నందు ఫార్మకోవిజిలెన్స్ మెడికేషన్ సేఫ్టీ అనే అంశంపై వర్క్ షాప్ ను విజయవంతంగా నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా.రామ్ తెలియచేశారు.శ్రీపద్మావతి మహిళా వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా.ఉషాకలావత్, వైస్ ప్రిన్సిపల్ డా.నాగరాజు, ఫార్మకాలజీ విభాగాధిపతిడా.ఉమామహేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ పరిశీలకురాలు డా.ఎ భారతి, డెర్మాటాలజిస్ట్ డా.సురేఖ,శ్రీ విద్యానికేతన్ ప్రిన్సిపల్ డా.మల్లిఖార్జున, సెవెన్ హిల్స్ కాలేజ్ ఆఫ్ ప్రిన్సిపల్ నిరంజన్ బాబు. డా.విజయ్ చంద్ర రెడ్డి డా.సుభాష్, డా.పల్లవి సంయుక్తంగా కార్యక్రమాన్ని జ్యోతిని వెలిగించి ప్రారంభించారు.ఫార్మకాలజి విభాగాధిపతి డా.ఉమామహేశ్వరరావు ఫార్మకోవిజిలెన్స్ మెడికేషన్ సేఫ్టీ అనే అంశం పై మాట్లాడుతూ వివిధ జబ్బులతో మరణించే సంఖ్య ప్రపంచవ్యాప్తంగా ఎక్కువగా వుందని, అదే సమయంలో డ్రగ్ రియాక్షన్ వల్ల చనిపోతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూ.హెచ్.ఓ.) నివేదికలు చెబుతున్నాయన్నారు. రోగులకు చికిత్సను అందించేక్రమంలో డ్రగ్ రియాక్షన్ కొన్ని సందర్భాల్లో సంభవిస్తుంటుందని, కొద్ది మంది పేషంట్లలో డాక్టర్ల సలహాలను పాటించకుండా సరైన మోతాదులో మందులను తీసుకోకపోవడం వలన వెంటనే రియాక్షన్ వస్తుంటుందని. కొంతమందిలో అసలు ఉండకపోవచ్చునని తెలిపారు. అంతిమంగా, ఫార్మాకోవిజిలెన్స్ ఫార్మాసూటికల్ ఉత్పత్తులకు సంబంధించిన ప్రమాదాలను గుర్తించడం మరియు రోగులకు వచ్చే హాని పమాదాన్ని తగ్గించడం కంపెనీలు ప్రపంచ వ్యాప్త చట్టాలు, నిబంధనలు మరియు మార్గదర్శకత్వంతో తమ సమ్మతిని అంచనా వేయడానికి సమగ్ర ఔషధభద్రత మరియు ఫార్మాకోవిజిలెన్స్ ఆడిట్ ను తప్పనిసరిగా నిర్వహించాల్సి ఉందన్నారు.శ్రీపద్మావతి మహిళా వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా.ఉషాకలావత్ మాట్లాడుతూ... ఫార్మకోవిజిలెన్స్ పరమార్ధం ప్రతికూల ప్రభావాలను గుర్తించడం, అంచనా వేయడం, ఆపై అర్థం చేసుకోవడమన్నారు. ఔషధం /వాక్సిన్ సంబంధిత సమస్యకు సంబంధించిన శాస్త్రం మరియు కార్యకలాపాలు అన్ని మందులు మరియు టీకాలు ఉపయోగం. కోసం ట్రయల్స్ ద్వారా భద్రత మరియు సమర్థత కోసం కఠినమైన పరీక్షలకు పేషంట్స్ లోనౌతారని పేర్కొన్నారు.ఈ వర్క్ షాప్ కు సెవన్ హిల్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, శ్రీ విద్యానికేతన్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, క్రిష్ణతేజ ఫార్మసీ కళాశాల మరియు శ్రీ పద్మావతి స్కూల్ ఆఫ్ ఫార్మసీ, కళాశాలల నుండి 220 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొనగా, వీరందరికీ ఫార్మకాలజి విభాగాధిపతి డా.ఉమామహేశ్వరరావుగారి ఆధ్వర్యంలో "హౌ టు రిపోర్ట్ ఆన్ ఏ. డి. ఆర్ అనే అంశం పై హాండ్స్ ఆన్ ట్రయినింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వర్క్ షాప్ నందు పాల్గొన్న ప్రతిఒక్కరికీ ఫార్మకాలజీ విభాగాధిపతి డా.ఉమామహేశ్వరరావు ద్వారా సర్టిఫికేట్లను అందచేశారు.ఈ సందర్భంగా నిత్యం మందుల వాడకంపై రోగులకు అవగాహనను కల్పిస్తున్న మెడికల్ సూపరిటెండెంట్ డా? రామ్ గారికి స్విమ్స్ డైరెక్టర్ మరియు వైస్ చాన్స్ లర్ డా? ఆర్.వి. కుమార్ గారికి ఫార్మాకాలజి విభాగం వారు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఫార్మకాలజీ విభాగం క్లినికల్ ఫార్మాసిస్టు జె. సుచిత్ర, ఫార్మకాలజీ విభాగం వైద్యులు, వివిధ ఫార్మసీ కళాశాలలకు చెందిన విద్యార్థులు అన్ని విభాగాలకు చెందిన వైద్యులు. పి.జి. వైద్య విద్యార్థులు, విద్యార్థులు, నర్సింగ్ సిబ్బంది అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

పొంచి ఉన్న ప్రమాదం

పాదయాత్రకు భయం భయం - విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యమే కారణం అంటున్న గ్రామస్తులు

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ నారాయణ వనం మండల కేంద్రంలోని దిగువ కనుక పాలెం గ్రామ పంచాయతీకి చెందిన రహదారిపై లెవెన్ 11 కె విద్యుత్ స్తంభం నేలపై విద్యుత్ స్తంభం కూలిపోవడంతో రహదారులు వాహనదారులకు ఇబ్బందికరంగా ఏర్పడ్డాయి తమ ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకొని ఆ రహదారిపై నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది దీనిపై విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేయడంతో నిర్లక్ష్యం వహించారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తపరిచారు అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ విద్యుత్ శాఖ అధికారులు గ్రామాల్లో సక్రంగా వీధిలైట్లు సర్పంచ్ చేయకపోవడం వల్ల కొన్ని సార్లు సరఫరా చేయలేకపోతారు ఇరుపక్కల పిచ్చి మొక్కలు చెట్లు లైన్లకు తగలడంతో వైర్లు తెగిపోవడం ఎక్కువ మరమత్తు కావడం ఎలా జరుగుతున్నాయి ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి మరమ్మత్తుకు వెంటనే ఏర్పాటు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు

పనితీరు బాగుంది దూసుకెళ్లండి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ:- సోషల్ మీడియా పనితీరు బాగుంది. రాబోయే రోజుల్లో మరింత విస్తృతంగా ప్రజలు లోకి తీ సుకు వెళ్లే విధ ంగా పనిచే యాలని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సోషల్ మీడియా తిరుపతి జిల్లా కో కన్వీనర్ వేలూరు రాకేష్ సూచించారు, శుక్రవారం రేణి గుంట విమానాశ్రయానికి విచ్చే సిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డిని పుష్ప గుచ్చం తో తిరుపతి జిల్లా సోషల్ మీడియా బృందం స్వాగతం పలికారు, తుఫాను ప్రభావంతో సముద్ర తీర ప్రాంత వాకాడు మండల పలు గ్రామాల ప్రజలను పరామర్శించడానికి రైతుల కష్టాలు తెలుసుకోవడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి పర్యటనలో భాగంగా తిరుపతి జిల్లా సోషల్ మీడియా జిల్లా కో కన్వీనర్ రాకేష్ ప్రత్యేకంగా ఆయనను దుశ్శాలతో సత్కరించారు. సందర్భంగా ముఖ్యమంత్రి సోషల్ మీడియా రాకేష్ తో మాట్లాడుతూ సోషల్ మీడియా అంటేనే అపరిమితమైన వాక్ స్వాతంత్రం. సామాన్య పౌరుడు కూడా దేశ ప్రధానిని ప్రశ్నించగలిగే వేదిక. అదే సమయంలో ప్రభుత్వాలు తమ సేవలను ప్రజలకు చేరువ చేయవచ్చు. రాజకీయ పార్టీలు తమ వాగ్దానాలను ప్రజల వద్దకు తీసుకు వెళ్ళే సోషల్ మీడియా ఇప్పుడు ప్రధాన మీడియానే మించిపోయింది. ప్రజలను ప్రభావితం చేయగలిగే అతిపెద్ద ప్లాట్‌ఫామ్‌గా సోషల్ మీడియా ఎదిగిందన్నారు పార్టీ కార్యక్రమాలు సంక్షేమ పథకాలు, ప్రజలకు మరింత దగ్గరగా తీసుకెళ్లే విధంగా దూసుకెళ్లాలన్నారు, ఇప్పటివరకు పనిచేసిన తీరు వేరు, ఎన్నికల సమయం ఆసన్నం మౌతున్నది. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, పార్టీ పనితీరును ప్రజల చేరవయ్యే విధంగా సోషల్ మీడియా అంకితభావంతో పని చేయాలన్నారు, ప్రతిపక్ష పార్టీ నాయకులు విమర్శలకు దీటుగా ప్రతిఘటించే విమర్శలు చేయడానికి సోషల్ మీడియా శక్తివంతంగా పనిచేయాల న్నారు,సమయం చాల విలువైనది ప్రత్యేక దృష్టితో ప్రజల అవసరాలను గుర్తించాల న్నారు అభివృద్దిలో భాగస్వామ్యాని కళ్లకు కట్టినట్లు ప్రజాక్షేత్రంలోకి తీసుకువె ళ్లాలన్నారు సోషల్ మీడియా పనితీరు సత్యవేడు నియోజకవర్గ మొదటి స్థానంలో తీసుకెళ్లడం హర్షదాయకమన్నారు.

గిరిజనుల ద్రోహి జగన్ :టీడీపీ నేత సుబ్బయ్య

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గిరిజనుల ద్రోహి అని తెలుగుదేశం పార్టీ గిరిజన విభాగం తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు ఎం.సుబ్బయ్య ఆరోపించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రంలో గిరిజనులపై దాడులు పెరిగి పోయా యని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలపై ప్రశ్నిస్తే గొంతు నొక్కుతు న్నా౯న్నారు. ఉద్యమిస్తే ఉక్కు పాదం మోపుతున్నారన్నారు. ప్రజాస్వామ్యంలో ఉన్నామా లేక ఆటవిక రాజ్యంలో ఉన్నామా అనే అనుమానం కలుగుతోందన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాలంటే గౌరవం లేకుండా పోయిందన్నారు. అట్రాసిటీ చట్టాలను స్వార్థం రాజకీయాలకు వాడుకుంటూ దుర్వినియోగం చేస్తున్నా రని ఆయన ఆరోపిం చారు. గిరిజన మహిళలపై హత్యాయత్నాలు, అత్యాచారాలు, దాడులు పెరిగి పో యా యన్నారు. కార్పొరేషన్ రుణాలు,సబ్ ప్లాన్ నిధులు, సూక్ష్మ సేద్యం పథకాలు, మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు పథకాలు, బీఎస్ పథకాలు తుంగలో తొక్కారన్నారు. ఎస్టీ, ఎస్సీ పిల్లలకు చదువును అందని ద్రాక్షలా తయారు చేసిన ఘనుడు జగన్ అన్నారు. విదేశీ విద్య పథకం నిర్వీర్యం చేశారన్నారు. ఎస్టీ, ఎస్సీలంటే అంత చులకన భావం ఎస్టి ఎస్సీలు పట్ల జగన్ పక్షపాత వైఖరి చూపిస్తున్నాడు ఎందుకని ఆయన ప్రశ్నించారు. రాబోయే కాలంలో ఎస్టీ, ఎస్సీలు జగన్ కి సరైన బుద్ధి చెబుతామన్నారు.

అద్దె చెల్లించని దుకాణాలకు తాళాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళ హస్తి పురపాలక సంఘం పరిధిలో బకాయిలు చెల్లించని దుకాణాలకు శు క్రవారం ఆశాఖ అధికారులు తాళాలు వేశారు. పురపాలక సంఘానికి చెందిన దుకాణ సముదాయాల్లో కొంతమంది అద్దెకు ఉన్నారు. వీరిలో కొందరు చాలా కాలంగా అద్దె చెల్లించలేదు. అద్దె చెల్లించాలని పలు పర్యాయాలు వీరికి నోటీసులు ఇచ్చారు. అయినా వారు స్పందించలేదు. దీంతో పురపాలక కమి షనరు ముప్పాళ్ల రమేష్ బాబు బకాయి అధికంగా ఉన్న దుకాణాలకు తాళాలు వేయా లని తమ సిబ్బందిని ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు పురపాలక సిబ్బంది వెళ్లి తాళాలు వేశారు. ఈ కార్యక్రమంలో ఆర్వో నారాయణరెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు బి. బాలచంద్రయ్య, పి. రవికాంత్, పురపాలక సంఘ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

శివయ్య సేవలో తాతయ్యగుంట గంగమ్మ ఆలయ అధ్యక్షులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వ రస్వామిని శుక్రవారం తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ ఆలయ అధ్యక్షులు గోపియాదవ్ కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకు న్నారు. ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీని వాసులు వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానం తరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

శ్రీ లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక ప్రజలు

విశాలాంధ్ర - పులిచెర్ల- కల్లూరు:- పులిచెర్ల మండలం దేవళంపేట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కార్తీకమాసం ఏకాదశి శుక్రవా రం స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. ఆలయంలో ఉద యం స్వామివారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంక రించారు. అనంతరం అర్చనలు పూజలు జరిపి నైవేద్యం సమర్పిం చారు .ఆలయ ప్రధాన అర్చకులు అనంత కుమారచార్యులు పూజా కార్యక్రమంలో నిర్వహించారు.

మండలంలో ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డ్ డిస్ట్రిబ్యూషన్

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : ఆసక్తిగా సాగిన నరేంద్ర మోదీ గారి జీవిత ప్రయాణాన్ని తెలియజేసే 73 ఫోటో ప్రదర్శన కార్యక్రమం సేవ పక్షోత్సవాల్లో భాగంగా, పుత్తూరు మండలం హిమజ డిగ్రీ కాలేజ్ నందు ఏర్పాటు చేసిన నరేంద్ర మోదీ గారి జీవిత ప్రయాణాన్ని తెలియజేసే ప్రదర్శనను బిజెపి మహిళా మోర్చ జాతీయ కార్యవర్గ సభ్యురాలు యం. నిషిధ రాజు ఆధ్వర్యంలో జరిగింది నిషిధ రాజు మాట్లాడుతూ 2014 వసంవత్సరం నుండి నేటివరకు ప్రధానిగా నరేంద్ర మోడీ దేశానికి చేసిన సేవలను, తెచ్చిన ఆర్థిక సంస్కరణలను మరియు కొత్త పార్లమెంట్ భవనంలో పార్లమెంట్ సమావేశం లో నారీ శక్తి వందన్ చట్టం పార్లమెంట్ మరియు అసెంబ్లీలో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించిన చట్ట సవరణల ద్వారా సాధించిన ప్రగతి మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారిదే అని పేర్కొన్నారు మరియు ఆయుష్మాన్ భారత్ అనేది జాతీయ ఆరోగ్య రక్షణ పథకం , ఇది 10 కోట్లకు పైగా పేద మరియు బలహీన కుటుంబాలను (సుమారు 50 కోట్ల మంది లబ్దిదారులు) కవర్ చేస్తుంది, ద్వితీయ మరియు తృతీయ సంరక్షణ ఆసుపత్రిలో చేరడానికి ప్రతి కుటుంబానికి సంవత్సరానికి 5 లక్షల రూపాయల వరకు కవరేజిని అందిస్తుంది. ఆయుష్మాన్ భారత్ జాతీయ ఆరోగ్య రక్షణ మిషన్ కొనసాగుతున్న కేంద్ర ప్రాయోజిత పథకాలు రాష్ట్రీయ స్వాస్థ్య బీమా యోజన మరియు సీనియర్ సిటిజన్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్ . ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డును 105 మందికి పంచడం జరిగింది ఈకార్యక్రమం లో పుత్తూరు మండలం అధ్యక్షుడు ఈ. శ్రీధర్. స్టేట్ ఓబీసీ కౌన్సిల్ నెంబర్ వేలయుధం, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ నాయుడు, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి సుబ్రమణ్యరాజు , జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ జిల్లా మహిళా మోర్చ ప్రధాన కార్యదర్శి భువనేశ్వరి, జిల్లా ఓబీసీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ శంకర్, జిల్లా ప్రత్యేక ఆహ్వానితులు రామచందర్ రాజు, పుత్తూరు మండలం ప్రధాన కార్యదర్శి మునుస్వామి నగరి మండల అధ్యక్షుడు పొన్నప్పన్, పుత్తూరు మండలం ఉపాధ్యక్షుడు మధు, ఓబిసి అధ్యక్షుడు హరి, నింద్ర మండల అధ్యక్షుడు గుణ, వడమల పేటమండలం ఎస్సి మోర్చా అధ్యక్షుడు సుబ్రమణి, వడమల పేట సీనియర్ నాయకులు జగదీష్ ,సుబ్రహ్మణ్యం రాజు పుత్తూరు మండలం సీనియర్ నాయకుడు శేఖర్, నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

కాంట్రాక్ట్ కార్మికులందరినీ విధుల్లోకి చేర్చుకోవాలి: ఏఐటియుసి

విశాలాంధ్ర - తిరుపతి : టీటీడీ కాంట్రాక్ట్ వర్కర్స్ గా గోవిం దరాజస్వామి సత్రాలలో పనిచేస్తున్న 54 మంది కాంట్రాక్ట్ కార్మికులను అకస్మాత్తుగా విధుల నుంచి తొలగించడం చాలా దుర్మార్గమని వారందరినీ వెంటనే ఎక్క డో ఒక దగ్గర వారికి ఉపాధి కల్పించాలని లేనిపక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాల్సి వస్తుంది అని ఏఐటియుసి తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి కే రాధాకృష్ణ ఒక ప్రకట నలో తెలిపారు.టీటీడీలో కాంట్రాక్ట్ కార్మికులుగా వేలాదిమంది కార్మికులు పనిచేస్తున్నారని వారు అనేక సమస్యలతో ససమతమవు తున్నారని అనేక ఇబ్బందులు పడుతున్నారని నెలవారి జీతాలు రెగ్యులర్ గా రావడం లేదని, ఈఎస్ఐ -పిఎఫ్ సౌకర్యం లేదని, వీరి సమస్య లన్నింటినీ టీటీడీ యాజమాన్యం పట్టించుకోవాలని కొంతమందిని శ్రీ లక్ష్మీ శ్రీనివాస కార్పొరేషన్ లో కలిపారని కొంతమందిని కలపకుండా ఇబ్బం దులు పాలు చేస్తున్నారని కాంట్రాక్ట్ కార్మికులకు రకరకాల జీతాలు రకర కాల పేర్లతో రకరకాల సంభావనల పేరుతో అనేక రకాల జీతాలు టీటీడీలో ఉన్నాయని ఇది సరైనది కాదని ధర్మాన్ని రక్షించండి ఆ ధర్మమే మిమ్మల్ని కాపాడుతుందని నిత్యం నిరంతరం ప్రచా రం చేసే టిటిడి లో కాంట్రాక్ట్ కార్మికుల పట్ల ఇలాంటి వివక్ష తలు చూపడం సరైనది కాదని భారత అత్యు న్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు చెప్పిన విధంగా కాంట్రాక్ట్ కార్మికులందరికీ కనీస వేతనం 26 వేల రూపాయలు ఉండాలని ఈఎస్ఐ- పీఎఫ్ సౌకర్యం కల్పించాలని అందరికీ బస్సు పాసులు ఇవ్వాలి అని ఆయన డిమాండ్ చేశారు.అలా కాకుండా టీటీడీ కాంట్రాక్ట్ కార్మికు లలో ఏ ఒక్కరిని విధులలో నుంచి తొలగించినా ఏఐటియుసి చూస్తూ ఊరుకోదని వారి పక్షాన పెద్ద ఎత్తున పోరాటాలకు సన్నద్ధమవుతుంది అని ఆయన అన్నారు.తిరుపతి గోవిందరాజస్వామి సత్రాల్లో పనిచేస్తున్న 54 మంది టీటీడీ కాంట్రాక్ట్ కార్మికులను అర్ధాంతరంగా తొలగించడం సరైనది కాదని వెంటనే వారందరినీ విధు ల్లోకి తీసుకోవాలి అని టిటిడి కాంట్రాక్టర్ ను ఆయన హెచ్చరించారు.లేని పక్షంలో ఏఐటియుసి జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలకు సన్నద్ధమవుతుంది ఆయన అన్నారు.

తుఫాను బాధితులకు పోతుగుంట రాజేష్ చేయూత

విశాలాంధ్ర-తొట్టంబేడు: శ్రీకాళహస్తీశ్వర ఆలయ ధర్మకర్తల మండలి మాజీ అధ్యక్షులు పోతుగుంట గురవయ్యనాయుడు కుమారుడు డాక్టర్ పోతుగుంట రాజేష్ నాయుడు గురువారం తుఫాను బాధితులకు చేయూత అందించారు. మిచౌంగ్ తుఫాను కారణంగా తొట్టంబేడు మండలం ఇలగనూరు పంచాయతీ గురవయ్య నాయుడు ఎస్టీ కాలనీలో బతుకు కోల్పోయారు. ఇది తెలుసుకున్న డాక్టర్ పోతుగుంట రాజేష్ నాయుడు సుమారు 50 కుటుంబాల గిరిజనులకు నెల రోజులకు సరిపడా బియ్యం, పప్పు దినుసులు అందజేశారు. అదేవిధంగా ఏదైనా సమస్య వస్తే తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ పంపిణీ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గాలి మురళి నాయుడు, రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు, తిరుపతి పార్లమెంటు రైతు ఉపాధ్యక్షులు ప్రకాష్ నాయుడు, తిరుపతి పార్లమెంటు అధికార ప్రతినిధి రాఘవులు యాదవ్, ఎస్సీ సెల్ నాయకులు ఇడూరు బాలసుబ్రహ్మణ్యం, బూత్ కన్వీనర్ సుశేఖర్ నాయుడు, మాజీ సర్పంచ్ మధునాయుడు, మాజీ జడ్పీటీసీ సుబ్బరామయ్య, శివ తదితరులు పాల్గొన్నారు. కాగా ఇలగనూరు హరిజనవాడకు చెందిన నాగరాజు భార్య నరసమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికంగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

వైసీపీ పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎంపీపీ

విశాలాంధ్ర - పెద్దపంజాణి : వైసీపీ పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎంపీపీ రెడ్డెప్ప అన్నారు శుక్రవారం మండలంలోని రాయలపేట కోగిలేరు సచివాలయం పరిధిలో ఏపీ కి జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్దే ధ్యేయంగా రాజకీయాలకు, కుల, మతాలకు అతీతంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు ఈ పథకాలు అలాగే కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో వైసీపీని ఆదరించాలని కోరారు అలాగే రాయలపేట కోగిలేరు లో వైసీపీ జెండాను ఎగురవేసి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డిని స్మరించుకున్నారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బాగారెడ్డి వైస్ ఎంపీపీలు జీడీ బాబు అంజమ్మ కో అప్షన్ సభ్యుడు రహ్మతుల్లా సర్పంచులు అరుణ రమేష్ బాబు రవికుమార్ ఎంపీటీసీ పరందామ నాయకులు మునిరాజ శివశంకర్ రెడ్డి సునీల్ రెడ్డి, ప్రకాష్ సుబ్రమణ్యం నాదముని రమణ రాజగోపాల్ మునిరత్నం మహిళలు పాల్గొన్నారు.

సామాజిక సాధికార బస్సుయాత్ర

విశాలాంధ్ర - పలమనేరు : స్థానిక పట్టణంలోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో శుక్రవారం సాయంకాలం పలమనేరు నియోజకవర్గంలో ఈనెల 14 వ తేదీనజరగనున్న " సామాజిక సాధికార బస్సు యాత్ర " గురించి పలమనేరు ఎమ్మెల్యే డాక్టర్ వెంకటే గౌడ,ఎమ్మెల్సీ భరత్, డిసిసిబి చైర్మన్ రెడ్డమ్మ కృష్ణమూర్తి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నియోజకవర్గ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చాముండేశ్వరి మండి సుధా, ఏఎంసీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పవిత్ర మురళీకృష్ణ,టౌన్ కన్వీనర్ ఎస్ కే ఎస్ జాఫర్,రూరల్ కన్వీనర్ బాలాజీ నాయుడు,గంగవరం మండల కన్వీనర్ మోహన్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్లు గుల్జార్ రహీంఖాన్, రవి,గంగమ్మ గుడి చైర్మన్ నరేష్,నాగరాజ్,గిరి రాజారెడ్డి, జడ్పిటిసి పార్వతి చంద్ర, కౌన్సిలర్లు కిరణ్,శ్యామ్ సుందర్ రాజ్,శ్యామ్,షబ్బీర్,బిఆర్సి కుమార్,కోదండరామయ్య, సింగల్ విండో చైర్మన్ రఘునాథ్,రమేష్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా అంచనాలు చేపట్టాలి: ఏడి రమేష్ రెడ్డి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ :- మండలంలో ఇటీవల వచ్చిన తుఫాన్ కారణంగా దెబ్బతిన్న నారుమళ్లు, పంటల నష్టాల అంచనాలను పారదర్శకంగా, పటిష్టంగా నిర్వహించాలని శ్రీ కాళహస్తి వ్యవసాయ డివిజన్ అధికారి ఎస్.రమేష్ రెడ్డి అధికారులకు ఆదేశించారు. మండలంలో పల్లమాల పంచాయతీ పరిధిలో శుక్రవారం వ్యవసాయ శాఖ డివిజన్ అధికారుల బృందం పొలాలను పరిశీలించారు పల్లమాల పంట పొలాల్లో నారుమడులు వరి పంట ఇసుక మెట్టలు కట్టిన ప్రాంతాల్లో క్షుణ్ణంగా పరిశీలించారు,రైతులతో వారి కష్టాలను ముఖాముఖిగా అడిగి తెలుసుకున్నారు, రైతులు తుఫాన్ ప్రభావంతో పడిన సమస్యలను అధికారులు ఏ కరువు పెట్టారు,ఈ సందర్భంగా ఏడి రమేష్ రెడ్డి వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడుతూ, తుఫాను ప్రభావంతో నష్టపోయిన ప్రతి రైతును క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికలు తయారు చేయాలన్నారు రైతు పంట నష్టం వాటిల్లింది అనే వినతిపత్రంతో పాటు, ఆధార్ కార్డ్, పట్టాదారు పాస్ పుస్తకం,పాస్ ఫోటో వివరాలు రైతు భరోసా కేంద్రాలు వద్ద సమర్పించాలన్నారు,మిచాంగ్ తుపాను వల్ల దెబ్బతిన్న పంటలను మండల వ్యవసాయ అధికారి స్థానిక ప్రజా ప్రతినిధులు, పరిశీలించారు, మండల వ్యాప్తంగా వందల ఎకరాలలో వరి, పంటలు అధిక వర్షపాతం వలన దెబ్బతిన్నట్లు అగ్రికల్చర్ అధికారులు ప్రాథమిక అంచనా వేయడం జరిగినది, అనంతరం వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి పంట దెబ్బతిన్న ప్రతి రైతుకు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి 80% సబ్సిడీ కింద విత్తనాలు పంపిణీ చేయాలని సూచించారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి భారతి, సిబ్బంది, ఏఎంసీ చైర్మన్ ఉగ్గుమడి సంధ్య, గోపాల్ రెడ్డి ఎంపీటీసీ నెల్లేటూరు రవి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

తుఫాను బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలోని చెంచులక్ష్మి కాలనీలో శుక్రవారం తుఫాను బాధితులకు ప్రభుత్వం తరపున నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. అదేవిధంగా ఒక వ్యక్తి ఉన్న కుటుంబానికి రూ.1,000, , ఇద్దరు ఉన్న కుటుంబానికి రూ.2 వేలు, ఇద్దరి కంటే ఎక్కువ మంది ఉన్న కుటుంబానికి రూ.2,500 వంతున ఆర్థికసాయం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకురాలు బియ్యపు పవిత్రారెడ్డి, తహసీల్దారు ద్వారకనాథరెడ్డి, వైసీపీ నేతలు గోరా, పఠాన్‌ఫరీద్,బాబు,చిన్న,మునిలక్ష్మి,రఘునాయుడుతదితరులుపాల్గొన్నారు

ఆడుదాం ఆంధ్ర పేరుతో క్రీడా కిట్లు పంపిణీ

విశాలాంధ్ర -పుంగనూరు: పట్టణ పరిధిలో ఉన్న 16 సచివాలయాలకు 250 క్రీడాకిట్లు ను శుక్రవారం రోజున మున్సిపల్ చైర్మన్ హలీం భాష పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా హలీం భాష మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న యువతను క్రీడల్లో ప్రోత్సహించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం వాడ వాడల జరిగే అవకాశం ఉన్నందున ఈ క్రీడల్లో పాల్గొని క్రీడాకారులకు ఈ కిట్లను ఇవ్వడం జరుగుతుందన్నారు క్రీడాకారులంతా వీటిని సద్వినియోగం చేసుకొని క్రీడల్లో రాణించాలని కోరుతున్నామన్నారు రాష్ట్ర ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశం చదువుతోపాటు క్రీడల్లో విద్యార్థులు రాణించే విధంగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

అభయక్షేత్రంలో అన్నదానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు బుల్లెట్ జయశ్యామ్ రాయల్, లిఖిత దంపతుల మొదటి వివాహ వార్షికోత్సవం పురస్కరించుకుని రేణిగుంటలోని అభయక్షేత్రంలో శుక్రవారం 200మందికి అన్నదానం చేశారు. తమ వివాహ వార్షికోత్సవం సందర్భంగా పేదలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో ఈ అన్నదానం చేసినట్లు జయశ్యామ్ రాయల్ ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో మలిశెట్టి ఖుషి రాయల్, అత్తిరాల లోకేష్, కోనేటి జయరాం రాయల్, యాసరావు రాము తదితరులు పాల్గొన్నారు.

పౌష్టిక ఆహారం పంపిణీ

విశాలాంధ్ర - చౌడేపల్లి : పట్టణంలోని నేతాజీ నగర్ చాకలి సందు వీధుల్లో గల అంగన్వాడి కేంద్రాల్లో పౌష్టికాహార పంపిణీ జరిగింది ఈ సందర్భంగా ఎంపీపీ గాజుల రామ్మూర్తి ప్రసంగిస్తూ గర్భవ తులు బాలింతలు కిశోర బాలికలు పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల బలోపేతానికి అనేక చర్యలు తీసుకున్నదని ప్రభుత్వానికి అందరూ అండగా నిలవాలి అన్నారు అనంతరం అంగన్వాడీ కేంద్రాలకు పంపిణీ కాబోయే పౌష్టికాహారాన్ని వివరించారు మండల సచివాలయాల కన్వీనర్ రుక్మిణమ్మ సర్పంచ్ శ్రీరాం భరత్ వరుణ్ ఆసుపత్రి డెవలప్ కమిటీ అధ్యక్షుడు కళ్యాణ్ భరత్ ఎంపీటీసీ సభ్యుడు తొండా శ్రీరాములు అంగన్వాడి కేంద్రాల కార్యకర్తలు భార్గవి లక్ష్మీదేవి గర్భవతులు బాధితులు కిశోర బాలికలు స్థానికులు పాల్గొన్నారు.

మహిళా సమస్యలపై గళం వినిపించాలి

విశాలాంధ్ర –చిత్తూరు: మహిళా సమస్యలపై గళం విప్పాలని ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ నేతల పిలుపునిచ్చారు. శుక్రవారం చిత్తూరు నగరంలో స్థానిక కట్టమంచిలోని మ్యాంగో మార్కెట్లో బి కుమారి అధ్యక్షతన ఎన్ఎఫ్ఐ డబ్ల్యు చిత్తూరు నగర సమితి సభ్యులతో జనరల్ బాడీ సమావేశం జరిగింది ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే విజయ్ గౌరీ మాట్లాడుతూ గతంలో మహిళా సమైక్య జిల్లా కార్యదర్శిగా ఎన్నో అష్ట కష్టాలను ఎదుర్కొన్నాము మహిళా సమస్యల పైన వంట గ్యాస్ పైన కరెంటు చార్జీల పైన బస్సు చార్జీల పైన ఇలా ఎన్నో సమస్యలపై పోరాడి సాధించిన ఘనత మన ఎన్ ఎఫ్ ఐడబ్ల్యూ దేనని చెప్పుకొచ్చారు అలాగే యూనియన్ నేతలు కూడా ప్రజల సమస్యల పైన మహిళా సమస్యల పైన ఎప్పటికప్పుడు స్పందిస్తూ సమస్యలు పరిష్కార మార్గంలో వచ్చే విధంగా మీరందరూ కలిసికట్టుగా ఉండి కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి సులోచన మాట్లాడుతూ మన మందరం ఏకతాటిపై నిలిచి మహిళా ఉద్యమాలను నడిపి ఐక్యమత్యంతో ఎలాంటి సమస్యలు వచ్చినా ప్రభుత్వాలు పై వెనువెంటనే స్పందించి కార్యక్రమాలు చేయా లని అలాగే ఎవరికి ఎలాంటి సమస్యలు వచ్చినా జిల్లా కార్యదర్శిగా కమిటీని నగర కమిటీని కలుపుకొని సమస్యలను పరిష్కరించడానికి మనమంతా ముందుండి పనిచేయాలని చెప్పారు ఈ కార్యక్రమంలో పలువు రు నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

అంటు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు:-వర్షాకాలంలో అంటువ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పుంగనూరు డివిజన్ సీజనల్ వైద్య సబ్ యూనిట్ అధికారి విద్యాసాగర్ అన్నారు. పులిచెర్ల మండలం కల్లూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం అంటువ్యాధులైన డెంగ్యూ, మలేరియా వ్యాధులు లక్షణాలు నివారణ చర్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఈఓ కృష్ణయ్య, ఏఎన్ఎం సరస్వతి, ఉపాధ్యాయులు వేణుగోపాల వెంకట సిద్దులు, రాజశేఖర్ ,విమల విక్టోరియా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్.ఓ.ప్లాంట్ కు భూమి పూజ

విశాలాంధ్ర - సోమల : సోమల మండల పరిధిలోని పొదల కుంటపల్లిలో ప్రజల ఆరోగ్య దృష్ట్యా త్రాగునీరు కోసం ప్రభుత్వం నీటి శుద్ధ జలం ప్లాంటు ఏర్పాటు కొరకు 5లక్షల రూపా యలను మంజూరు చేసిందని మండల వైకాపా ఉపాధ్యక్షుడు నాగభూషణం రెడ్డి తెలిపారు. ఈ క్రమంలో శుక్రవారం నాడు సర్పంచ్ జయరామ్ ప్రజాప్రతినిధులు ప్రజల సమక్షంలో ప్లాంటు ఏర్పాటు కు భూమి పూజ నిర్వహించారు. త్వరగా నిర్మాణం పూర్తి చేసి గ్రామ ప్రజలు కొరకు శుద్ధ జలాన్ని అందుబాటులో వస్తుందని తెలిపారు. అలాగే అంగన్వాడీ కేంద్రంలో పోషకాలు కలిగిన వైఎస్సార్ కిట్లు ను మహిళలు కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

---- ఎంపిడిఓ బాలాజి నాయక్ ----

విశాలాంధ్ర - చంద్రగిరి: రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వారికి వివరించేందుకు సోమవారం నుండి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ బాలాజీ నాయక్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 9 గంటలకు పనపాకం పంచాయతీ అరిగెల వారిపల్లి నుండి లాంచనంగా ప్రారంభిం చనున్నట్లు ఆయన పేర్కొన్నారు. పేదలందరికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించేందుకు చేస్తున్న ఈ కార్యక్రమానికి మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ అధికారులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

అలంకారప్రాయంగా ముఖ్యమంత్రి పర్యటన

నష్టపోయిన బాధితులను పరామర్శించని వైనం

విశాలాంధ్ర - వాకాడు: మండలంలో నాలుగు రోజులు పాటు ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు 100 కిలోమీటర్ల వేగంతో వీచిన గాలులకు తీర ప్రాంత ప్రజలు తీవ్రంగా నష్టపోయి వేసిన వరి నాట్లు,నారుమళ్లు పూర్తిగా నీటి మునిగిపోయి పాసిపో వడంతో రైతన్నలు మనల్ని ఎవరు ఆదుకుంటారా,ప్రభుత్వం నుండి మనకు ఏదైనా సాయం అందుతుందా..లేదా అని ఎదురుచూస్తున్న తరుణం లో తుఫాను ప్రభావంతో తీవ్రంగా వరదకు దెబ్బతిన్న బాలిరెడ్డిపాలెం గ్రామానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్వయాన అక్కడకు వచ్చి పరిశీలించి బాధ్యతలను పూర్తిస్థాయిలో ఆదుకుని ప్రభుత్వం నుండి సాయం అందిస్తాడని ఎదురుచూస్తున్న తరుణంలో 8వ తారీకు బాలిరెడ్డిపాలెంలో పర్యటించిన ముఖ్యమంత్రి తుపాను వల్ల నష్టపోయిన బాధితులకు నిరాశే మిగిల్చింది బాలిరెడ్డి పాలెం నుండి గంగన్న పాలెం వెళ్లే పాత బ్రిడ్జి ఎదురుగా ఉడే యూనియన్ బ్యాంక్ సమీపమున స్వర్ణముఖి కట్ట కోతకు గురై సొంత నిధులతో అప్పులు చేసి నిర్మించుకున్న భవనాలు నీటి ఉధృతకు కోతకు గురై నేల కొరిగాయి చుట్టుపక్కల ఉన్న మరికొన్ని ఇల్లు బీటలుగా మారాయి ముఖ్యమంత్రి తమ గ్రామానికి వస్తున్నారని స్వయాన నష్టపోయిన కుటుంబాలను పరామర్శించి ప్రభుత్వపరంగా వారికి ఏదైనా సాయం అందిస్తారేమో అని ఎదురుచూసిన కుటుంబాలకు నిరాశే మిగిలింది.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎవరు సూచనలు,సలహాలు పాటించారో కానీ కోతకు గురైన స్వర్ణముఖి కట్టను పరిశీలించి 30 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేస్తా,హై లెవెల్ బ్రిడ్జి ఏర్పాటు చేస్తా,నష్టపోయిన రైతులకు సబ్సిడీ విత్తనాలు ఇస్తాం,ముప్పుకు గురైన కుటుంబానికి 2500 రూపాయలు చొప్పున అందిస్తామన్నారే తప్ప వేలాది రూపాయలు అప్పులు చేసి నాట్లు వేసిన వారికి ఏమి ఇస్తారో చెప్పకపోవడంతో రైతులను పూర్తిగా నిరాశకు గురిచేసింది చిట్టమూరు,కోట,వాకాడు మండలాలలో కొన్ని చోట్ల నీటి ప్రవాహానికి నాట్లు వేసిన పొలాలపై ఇసుక మేటలు వేసింది ఈ మేటలను తొలగించుకొనుటకు ఏమీ ప్రభుత్వం నుండి అందిస్తారో కూడా చెప్పకపోవడంతో పలువురు రైతులు వర్షానికి దెబ్బతిన్న పలు కుటుంబాలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటన అలంకారప్రా యం గానే తప్ప నిరాశ్రయులైన రైతులను ఇల్లు పోగొట్టుకున్న బాధితులను ఆదుకునే పర్యటన కాదని పలువురు బాధితులు బాహ్యతంగానే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని విమర్శిస్తున్నారు.జిల్లా స్థాయి అధికారులైన నష్టపోయిన రైతులను గుర్తుంచి ప్రభుత్వానికి నివేదికను పంపాలని తుఫాను వల్ల నష్టపోయిన బాధితులు కోరుకుంటున్నారు.

జనసేన టిడిపి పార్టీలకు ఒక్క అవకాశం ఇవ్వండి

విశాలాంధ్ర కార్వేటినగరం : కార్వేటినగరం మండల కేంద్రంలో పవన్ కళ్యాణ్, నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని జనసేన పార్టీ ఆధ్వర్యంలో శు క్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ పొన్న యుగంధర్ పొన్న సతీమణి స్రవంతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్రవంతి రెడ్డి మాట్లాడుతూ ఇద్దరు మహానుభావులైన జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు కలిసి తీసుకున్న నిర్ణయం వల్ల చక్కని మైత్రి బంధంతో సరే కొత్త ప్రజా ప్రభుత్వం 20 24 లో ఏర్పాటు అవుతుందని భీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో కూడా జనసేన టిడిపి సంయుక్తంగా కార్వేటినగరం మండలాన్ని మహనగరం చేసి చూపిస్తామని తెలిపారు. మండలంలో 50 బూతు ల్లో 50 గ్రామాలను మొదటి సంవత్సరంలోనే ఆదర్శ గ్రామాలుగా తయారు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్య క్షులు శోభన్ బాబు ఉపాధ్యక్షులు విజయ్, సెల్వి, శేఖర్లతీష్, వెంక టేష్,కార్యదర్శులురాఘవ,నరేష్,సురేష్,దేవా,తదితరులు పాల్గొన్నారు.

11న సదాశివేశ్వరాలయం సహకారంతో కోటి దీపోత్సవం

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరు పట్టణంలోని ఎస్ ఆర్ ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆడిటోరియం మైదానం నందు శ్రీ కామాక్షి సమేత శ్రీ సదాశివేశ్వర స్వామి దేవస్థానం సహకారంతో ఈనెల 11వ తేదీ సోమవారం దీపోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహ కులు పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం నాలుగు గంటల నుండి 5 గంటల వరకు గణపతి హోమం, 5 గంటల నుండి 6 గంటల వరకు మృత్యుంజయ హోమం, సాయంత్రం 6 గంటల నుండి ఏడు గంటల వరకు సాహిత్య విద్యా ప్రవీణ, పౌరాణిక శిరోమణి గార్లపాటి ప్రభాకర్ శర్మ చే ప్రవచన కార్యక్రమం, ఏడు గంటల నుండి 8 గంటల వరకు శివపార్వతుల కళ్యాణం, ఎనిమిది గంటలు నుండి కోటి దీపోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు దీప మునకు కావలసిన ప్రమిదలు, 365 ఒత్తులు, నూనె పూజా సామాగ్రి తీసుకురావాలని అన్నారు. ఐదు సంవత్సరంలోపు పిల్లలకు అనుమతి లేదని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివపార్వతుల ఆశీస్సులను పొందాలని కోరారు.

పంచాయతీ కార్యదర్శులకు అవగాహనా కార్యక్రమం

---- ఎంపిడీవో రాధాకృష్ణ ----

విశాలాంధ్ర - రామకుప్పం : మండల కేంద్రంలో ని మండల అభివృద్ధి అధికారి కార్యాలయని సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులకు మరియు డిజిటల్ అసిస్టెంట్ లకు గ్రామ పంచాయతీ పరిపాలనా తదితర అంశాలపై అవగాహన కల్పిస్తూ శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు మండల అభివృద్ధి అధికారి రాధాకృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు సంబంధించి ఆదాయ వ్యయాల ను అదేవిధంగా ఆడిట్ నిర్వహణ తదితర అంశాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగిందని ఆయన పేర్కొన్నారు కార్యక్రమంలో మండల పరిధిలోని గ్రామ పంచాయతీల కార్యదర్శులు మరియు డిజిటల్ అసిస్టెంట్ లు తదితరులు పాల్గొన్నారు.

సత్వర న్యాయం లోక్ అదాలత్ ధ్యేయం

సీనియర్ సివిల్ జడ్జ్ రాఘవేంద్ర

విశాలాంధ్ర పుత్తూరు టౌన్:-సత్వర న్యాయం లోకాదాలత్ ధ్యేయమని సీనియర్ సివిల్ జడ్జ్, మండల న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు ఎస్సీ రాఘవేంద్ర అన్నారు ఈనెల తొమ్మిదవ తేదీ శని వారం పుత్తూరు కోర్టు ఆవరణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని తెలిపారు. ఇందు కోసం మూడు లోక్ అదాలత్ బెంచులను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని న్యాయ వాదులు పోలీసులు లోక్ ఆదాలత్ ను జయప్రదం చేయాలని ఆయన కోరారు లోక్ అదాలత్ తీర్పు అంతిమ తీర్పు అని దానిపై ఆపీలు వెళ్లడానికి అవకాశం లేదని లోక్ అదాలత్ వలన సమయం, ధనం ఆదా అవుతుం దన్నారు. ఈలోక్ అదాలత్ లో పుత్తూరు సీనియర్ సివిల్ జడ్జ్ రాఘవేంద్ర, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జ్ జానకి, అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ గోపాల కృష్ణ బెంచ్ ప్రెసిడింగ్ ఆఫీసర్లుగా వ్యవహరిస్తారన్నారు.

శ్రీవారి ఆలయంలో అసభ్య ప్రవర్తన చేయలేదు

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీవాణి టికెట్ కొని శ్రీవాణి దర్శనం చేసుకున్న తమకు స్వామివారి దర్శనం చాలా బాగా జరిగిందని హైదరాబాద్ కు చెందిన భక్తుడు రవికుమార్ దంపతులు స్పష్టం చేశారు. దర్శనం అనంతరం స్వామి వారిని చూస్తూ వెనక్కు నడుచుకుంటూ తన్మయత్వంలో అక్కడే ఆగిపోయిన సమయంలో అక్కడి సిబ్బంది వేగంగా వెళ్లాలని తమకు గట్టిగా చెప్పారేకానీ అసభ్యంగా ప్రవర్తించలేదని వారు చెప్పారు. ఈ విషయాన్ని మీడియా, సోషల్ మీడియా వక్రీకరించి టీటీడీ మీద బురద చల్లేలా ప్రచారం చేయడం తమకు బాధ కలిగించిందని వారు చెప్పారు. ఈ మేరకు శుక్రవారం వారు ఒక వీడియోను పోస్ట్ చేశారు. అందులో ఏముందంటే మేము శ్రీవాణి టికెట్ మీద దర్శనానికి వచ్చాము. తిరుమలలో వసతి దర్శనం అన్నీ బాగా అయ్యాయి. దర్శనం తరువాత స్వామిని చూస్తూ వెనక్కు వస్తూ తన్మయత్వంతో అక్కడే నిలబడిపోయాము. ఆ సమయంలో అక్కడి సిబ్బంది మాతో గట్టిగా మాట్లాడారు. దాంతో మేం కొంత బాధపడి వాస్తవాలు టీటీడీ ఉన్నతాధికారుల దృష్టికి వెళితే సమస్యలు ఏమైనా ఉంటే సరి చేసుకుంటారనే ఉద్దేశంతో మీడియాతో మాట్లాడాము. దీన్ని కొందరు లేనివి ఉన్నట్లుగా వారి రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకునేలా ట్రోల్ చేయడం బాధాకరం. ఇప్పటికి మేము నాలుగు సార్లు శ్రీవాణి దర్శనానికి వచ్చాము. ఎలాంటి ఇబ్బంది కలగలేదు. మమ్మల్ని అడ్డుపెట్టుకుని టీటీడీ మీద బురద చల్లడం మాకు చాలా బాధ కలిగించిందన్నారు.

నూతన అక్షత్ ఆసుపత్రి ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే వెంకటే గౌడ

విశాలాంధ్ర - పలమనేరు : స్థానిక పట్టణంలోని రాధబంగ్లా నందు డాక్టర్ కోటేశ్వర్ నూతన అక్షత్ ఆసుపత్రిని పలమనేరు ఎమ్మెల్యే డాక్టర్ వెంకటే గౌడ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చాముండేశ్వరి మండి సుధా, కౌన్సిలర్ శ్యాంసుందర్ రాజ్, హెడ్ కానిస్టేబుల్ విశ్వనాథ్, తదితరులు పాల్గొన్నారు.

బీహార్ ఉప ముఖ్యమంత్రికి బడి సుధా యాదవ్ స్వాగతం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : బీహార్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్ కి శుక్రవారం సాయంత్రం తిరుపతి విమానాశ్రయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఓబీసీ కన్వీనర్, పుదిపట్ల పంచాయితీ సర్పంచ్ బడి సుధా యాదవ్ ఘన స్వాగతం పలికారు. బీహార్ రాష్ట్రంలో బీసీల రిజర్వేషన్లను పెంచినందుకు గజమాలతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం:ఏఈ

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండల పరిధిలో మరమత్తులు నిర్వహణ మెరుగుదలకు చర్యలు తీసుకొంటున్న కారణంగా అలాగే విద్యుత్ సరఫరాలో తలెత్తే సమస్యల పరిష్కారం నిమిత్తం శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని వినియోగదారులు ఈ అసౌకర్యాన్ని గమనించి సహకరించాలని విద్యుత్ శాఖ ఏఈలు నాగరాజు, హరి ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

వచ్చేది మేమే అభివృద్ధి చేసేది మేమే:మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి

విశాలాంధ్ర - పెద్దపంజాణి : ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో మాజీ మంత్రి అమర్ వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టడం ఖాయమని వచ్చేది మేమే గ్రామాలకు నిధులు తెచ్చేది మేమే అభివృద్ధి చేసేది మేమేనంటూ అంటూ ప్రజలకు కాటుగా భరోసా ఇచ్చారు పెద్దపంజాణి మండలంలోని చలమంగళం పంచాయతీ ఎగువ ముద్దేపల్లి దిగువ ముద్దేపల్లి కొత్త ముద్దేపల్లి ముద్దేపల్లి వడ్డిండ్లు సుల్లేరు గుట్ట చలమంగళం చిన్నేపల్లిలతో పాటు రాయలపేట పంచాయతీలోని దిన్నిపల్లిలలో ఆయన శుక్రవారం పర్యటించారు ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోను వివరించడంతో పాటు ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు ప్రధానంగా గ్రామాలకు రోడ్లు అధ్వానంగా ఉండడాన్ని పలువురు ఆయన దృష్టికి తీసుకురాగా దానిపై వారికి ఆయన వివరించారుగత ప్రభుత్వ హయాంలో ఈఏపీ ఎక్స్టర్నల్ ఎయిడెడ్ ప్రాజెక్ట్ ప్రాజెక్ట్ ద్వారా నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల రహదారులను పూర్తిచేయాలనే ఉద్దేశంతో రూ. 139 కోట్లతోఅప్పట్లోనే మంజూరు చేయించామని ఆయన వారికి వివరించారు అయితే కొంతమంది కావాలనే తనపై అసత్యపు ప్రచారాలు చేసి వచ్చే ఎన్నికలలో పబ్బం గడుపుకొవాలని చూస్తున్నారని దీన్ని ప్రజలు గుర్తించాలని ఆయన కోరారు రానున్న ఎన్నికలలో తనను ఆదరించాలని తప్పక రన్నింగ్ లో ఉన్న పనులన్నీ పూర్తి చేయించే బాధ్యత తాను తీసుకుంటానని వారికి ఆయన హామీ ఇచ్చారు ఇలా ఉండగా చలమంగళం గ్రామంలో రోడ్ల సమస్యతో పాటు కలుషిత నీరే తమకు దిక్కుగా మారిందని బోర్లలో నీరు ఉన్నప్పటికీ వాటిని మరమ్మత్తు చేయకపోవడంతో సమస్య నెలకొందని పలువురు యువకులు ఆయనకు విన్నవించారు ఇక పలువురు తమ పెన్షన్లను కట్ చేశారని, మరి కొంతమంది టిడిపి సానుభూతిపరులు కావడంతో తమ ఇళ్ళ బిల్లులను ఆపేసారని ఆవేదన వ్యక్తం చేశారు వీటన్నింటిపై స్పందించిన ఆయన భవిష్యత్తులో అన్ని కార్యక్రమాలను తప్పక పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రుల సమావేశం

విశాలాంధ్ర - సోమల : సోమల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం విద్యార్థులు యొక్క తల్లి దండ్రుల తో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర నాయుడు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ప్రిన్సిపాల్ గంగాధర నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్ ఉంటుంది, విద్యార్థులు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలి, మార్చిలో జరగబోయే పబ్లిక్ పరీక్షలలో మంచి ఫలితాలు సాధించాలంటే అధ్యాపకులతో పాటు తల్లిదండ్రుల కృషి కూడా తప్పక అవసరమని తెలియజేశారు. ఏ ఒక్క విద్యార్థి కూడా క్రింద కూర్చోకూడదు అనే ఉద్దేశంతో మన ప్రభుత్వం నాడు ,నేడు క్రింద మన కళాశాలకు 140 డేస్కులను మంజూరు చేసిందని తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగింది .తదనంతరం అధ్యాపకులు విద్యార్థుల యొక్క ప్రోగ్రెస్ కార్డులను తల్లిదండ్రులకు తెలియజేయడం మరియు విద్యార్థులను ఉద్దేశించి అధ్యాపకులు తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారి ఐ .జై రామ్, అధ్యాపకులు బి శివయ్య, గౌతమ్మా, సత్యనారాయణ, రవీంద్రారెడ్డి ,వెంకటరమణ నాయక్గా, శ్రీకాంత్, సుధా, నాగరత్నమ్మ, గీతాంజలి, మరియు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

మీట్స్ లో భారత సైనిక దళాల పతాక దినోత్సవం

విశాలాంధ్ర -మదనపల్లి: ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ సైన్స్ కళాశాల నందు "భారత సైనిక దళాల పతాక దినోత్సవాన్ని" మిట్స్ ఎన్. సి. సి. క్యాడెట్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ మాట్లాడుతూ మాతృభూమి కోసం తన, ధన, మాన, ప్రాణాలను ఫణంగా పెట్టిన వీర జవానులను స్మరించుకున్నారు. దేశంలో ఉన్న ప్రజలందరూ సుఖః సంతోషాలతో జీవిస్తున్నారు అంటే సరిహద్దులలో ఉన్న మన వీర జవానుల యొక్క త్యాగ ఫలితం అన్నారు. ఎన్.సి.సి ద్వారా దేశం కోసం పని చేసే అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని పిలుపును ఇచ్చారు. మాతృభూమికి కోసం త్యాగ నిరతిని అందించి దేశ ప్రజలందరినీ సుఖశాంతులతో ఉంచిన సైనిక వీర జవానులకు కృతజతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మిట్స్ ఎన్.సి.సి క్యాడెట్స్ వీర జవానుల సాహసాన్ని గుర్తుచేసుకొని, మేము కూడా అవకాశం వస్తే దేశ రక్షణలో పాల్గొంటం అని అన్నారు. ఎన్.సి.సి క్యాడెట్స్ కళాశాల లో వీర జవానుల సహాయార్థం సుమారు 10000 విరాళాలను సెకరించారని, సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్, చిత్తూర్ కు అందజేయడం జరుతుందని వైస్ ప్రిన్సిపాల్ అన్నారు. కార్యక్రమం లో ఎన్.సి.సి లెఫ్టనెంట్ డాక్టర్ నవీన్ కుమార్, యెన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు

సాంఘిక సంక్షేమ శాఖ డిడిచే భూ సమస్య పరిష్కారం

విశాలాంధ్ర - చౌడేపల్లి : జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాజ్యలక్ష్మి చే స్థానిక అంబేద్కర్ భవనం వద్ద గల భూ సమస్యలు పరిష్కరించబడ్డాయని అంబేద్కర్ భవన వ్యవస్థాపక అధ్యక్షుడు బ్యాంకు రెడ్డప్ప తెలిపారు మండల ఉపాధ్యక్షుడు సుధాకర్ రెడ్డి గ్రామ పెద్ద అయినా శ్రీరామ్ గోపి తదితరులు సమక్షంలో డిడి రాజలక్ష్మి అంబేద్కర్ భవనం వద్ద గల పార్కింగ్ సమస్యతో పాటు సీసీ రోడ్డు నిర్మాణానికి సుముఖత వ్యక్తం చేసినట్లు ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ పుంగనూరు సంచాలకులు ఎస్సీ బాల బాలికల వార్డెన్ సురేష్ రెడ్డి బోయకొండ దేవస్థాన ధర్మకర్తల మండలి సభ్యురాలు లక్ష్మీదేవి చిన్న రాయుడు డిష్ సూరి తాతయ్య శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

జ్యుడీషియల్ ప్రివ్యూకు, హాస్పిటల్ భవనాల పునరుద్ధరణ

పనులు చేపట్టడానికి టెండరు డాక్యుమెంట్లు

- డిసెంబర్ 18, సాయంత్రం 5 గంటల వరకు అభ్యంతరాల స్వీకరణ

విశాలాంధ్ర - తిరుపతి : తిరుమలకు విచ్చేయు భక్తుల వైద్య సౌకర్యార్థమై మరియు పరిసర ప్రాంత రోగులకు మైరుగైన సౌకర్యాలను అందించడానికి హాస్పిటల్ భవనాల పునరుద్ధరణ పనులను రూ . 197 కోట్లతో చేపట్టడానికి టెండరు డాక్యుమెంట్లను జ్యుడీషియల్ ప్రివ్యూకు సమర్పించడం జరిగింది. ఈ ప్రాజెక్ట్ పనులకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలుంటే ఈనెల 18 వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు తెలియజేయాలని కోరడమైనది. ఈ ప్రాజెక్టు పనులకు సంబంధించి ఏవైనా సలహాలు, అభ్యంతరాలను apjudicial preview @gmail.com Å£" ýñ<' cettdtpt @gmail.com కానీ మెయిల్ ద్వారా తెలియజే యాలని కోరడ మైనది. ఇతర వివరాల కోసం https://judici alpreview. ap.gov .in ,www.tirumala.org వెబ్సైట్లను సంప్రదించగలరు.

నల్లారి వెంట జనసైనికుల ప్రచారం

విశాలాంధ్ర-పీలేరు: -పీలేరు నియోజకవర్గంలో పీలేరు పట్టణంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు పీలేరు నియోజకవర్గం అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కలప రవి మరియు పీలేరు మండల అధ్యక్షుడు మోహన్ కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి గజేంద్ర పవన్ కార్యదర్శి నవీన్ హరీష్ చిరంజీవి యువత అధ్యక్షుడు గౌస్ బాషా షఫీ మరియు జనసేన నాయకులు రెడ్డప్ప జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

'మిచౌంగ్'తో విద్యుత్ శాఖకు రూ.కోటి నష్టం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మిచౌంగ్ తుఫానుతో శ్రీకాళహస్తి డివిజను పరిధిలో విద్యుత్ శాఖకు రూ.కోటికి పైగా నష్టం వాటిల్లినట్లు ఆశాఖ అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. భారీ తుఫాను కారణంగా ఏర్పేడు, పాపానాయుడుపేట, శ్రీకాళహస్తి గ్రామీణం,అర్బన్, బుచ్చినాయుడ ఎకండ్రిగలో విద్యుత్ శాఖకు పెద్ద మొత్తంలో నష్టం వాటిల్లింది. ఈ మండ లాల్లో సుమారు 200 విద్యుత్ స్తంభాలు విరిగి పోయాయి. వ్యవసాయ, గ్రామాలకు సంబంధించి 100 నియంత్రికలు పాడై పోయాయి. వీటికి సంబంధించిన విద్యుత్ తీగలు కూడా పూర్తిగా దెబ్బతిన్నాయి. మిచాంగ్ తుఫాను ముందస్తు హెచ్చరికలతో ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చిన వెంటనే డైరెక్టర్ స్థాయి అయిన సుబ్బరాజు పర్యవేక్షణలో ముందస్తు చర్యగా తగినన్ని స్తంభాలు, విద్యుత్ పరికరాలతో పాటు ప్రతి మండలాలకు ఎక్స్కవేటరు, పోల్ లిఫ్టింగ్ మిషన్లు కట్టర్లు ఏర్పాటు చేయించారు. పొరుగు జిల్లాల సమన్వయంతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, ఒక్కో బృందానికి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్థాయితో 30 మంది హెల్పర్స్, పర్యవేక్షణ సిబ్బందితో కలిపి 230 మంది సిబ్బందితో రంగంలోకి దిగారు. తుఫాను తాకిడి మండలాలకు ముందు రోజే వీరందరికీ మండల పరిధిలో స్థావ రాలను ఏర్పాటు చేశారు. తుఫాను తాకిడి మొదలవగానే వీరందరిని అప్రమత్తం చేసి చెట్లు, పోలు విరిగిన చోట సరఫరాను నిలుపుదల చేసి ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. తరువాత స్తంభాలు విరిగిన చోట నియంత్రికలు పడిపోయిన చోట సమాచారాలను అందుకొని రాత్రింబవళ్లు శ్రమించి తుఫాను రోజే అన్ని మండలాలలో కొంత మేరకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. మరుసటి రోజు ఉదయం మరొక బ్యాచ్ తో మిగిలిపోయిన గ్రామాలకు సింగిల్ ఫేస్ లైటింగ్ విద్యుత్ సరఫరాను పునరుద్ధరణ చేశారు. విద్యుత్ అధికారులు, సిబ్బంది సేవలను ప్రజలు, శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి, సత్యవేడు శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం అభినందించారు.

గజ బాధితులను అన్ని విధాల ఆదుకుంటాం

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు: ఏనుగుల దాడిలో నష్టపోయిన వారిని అన్ని విధాలా ఆదుకుంటామని రాష్ట్ర విద్యుత్ అటవీ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. పులిచెర్ల మండలం ఎర్ర పాపి రెడ్డి గారి పల్లెలో రెండు రోజుల క్రితం ఏనుగుల దాడిలో మృతి చెందిన మస్తాన్ కుటుంబాన్ని శుక్రవారం మంత్రి పరామర్శించి రూ 5 లక్షలు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సురేంద్రనాథ్ రెడ్డి డీఎఫ్ఓ చైతన్య కుమార్ రెడ్డి అధికారులు పాల్గొన్నారు.

రేపు చాగంటి శిష్య బృందంచే గిరి ప్రదక్షిణ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు శిష్య బృందంచే ఈ నెల 10వ తేదీ ఆదివారం కైలాసగిరి ప్రదక్షిణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు శ్రీకాళహస్తీశ్వర ఆలయ వర్గాలు తెలియచేశాయి. ఈ మేరకు వారు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు శిష్య బృందం శ్రీ గురువాణి సొసైటీకి చెందిన సుమారు 200మంది ఈ గిరి ప్రదక్షిణలో పాల్గొంటారని వారు పేర్కొన్నారు. ఈ ప్రదక్షిణలో స్థానిక భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ వర్గాలు విజ్ఞప్తి చేశాయి.

ఎంబీఏ ఫలితాల్లో ఎడ్జ్ ఇంటర్నేషనల్ బీ-స్కూల్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర -తిరుపతి: 2022-23 విద్యా సంవత్సరానికి శ్రీ వెంకటేశ్వరా విశ్వవిద్యాలయం పరిధిలో నిర్వహించిన ఎంబీఏ కోర్సు 2వ సెమిస్టర్ ఫలితాల్లో స్థానిక బంగారుపాళ్యంలోని ఎడ్జ్ ఇంటర్నేషనల్ బీ-స్కూల్ నందు చదువుతున్న విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించారని కళాశాల డైరెక్టర్ జి.భాస్కర రెడ్డి తెలియజేసారు. వీరిలో జే.ఆర్.కీర్తి, ఎం.జోష్న, ఎన్.విశ్వశ్రీ , ఎం.వరలక్ష్మి, జే.యుగంధర్ రెడ్డి లు ఉత్తమ ర్యాంకులు సాధించి అత్యుత్తమ ఫలితాలతో మెరిశారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను డైరెక్టర్ జి.భాస్కర రెడ్డి,ప్రిన్సిపాల్ వై. సతీష్ కుమార్ మరియు అధ్యాపకులు అభినందించారు.

శ్రీ పద్మావతి మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ఫార్మసీ డిప్లొమా కోర్సుకు స్పాట్ అడ్మిషన్లు

విశాలాంధ్ర – తిరుపతి : ఎన్.బి.ఎ గుర్తింపుగల టీటీడీకి చెందిన శ్రీ పద్మావతి మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ఫార్మసీ డిప్లొమా కోర్సులో ప్రవేశానికి డిసెంబరు 13వ తేదీన స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తారు. ఇంటర్మీడియట్లో ఎంపీసీ లేదా బైపీసీ ఉత్తీర్ణత పొందిన ఆసక్తి గల విద్యార్థినులు విద్యార్హత సర్టిఫికెట్ల ఒరిజినల్ మరియు 3 సెట్ల జిరాక్స్ కాపీలతో నేరుగా హాజరుకావాల్సి ఉంటుంది. ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తారు. ప్రభుత్వం నిర్ణయించిన కోర్సు ఫీజుతో విద్యార్థినులకు ఉచిత హాస్టల్ వసతి కల్పిస్తారు. సీట్లు పరిమితంగా ఉన్నాయి. మరిన్ని వివరాల కోసం 9299008151, 9247575386, 8978993810 నంబర్లను సంప్రదించగలరు.

జగనన్నకు తోడుగా నిలుద్దాం రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందాం

విశాలాంధ్ర – పుంగనూరు:-పట్టణంలోని పదవ సచివాలయ పరిధిలో ఉన్న ఎన్ ఎస్ పేట ప్రాంతంలో మున్సిపల్ చైర్మన్ అలీమ్ భాష ఆధ్వర్యంలో వై ఎ పి నీడ్స్ జగన్ కార్యక్రమం జోరుగా సాగింది ఇంటింటా తిరుగుతూ రాష్ట్రంలో మరల జగనన్న రావాల్సిన అవసరం ఉందని ప్రజలకు తెలియజేయడం జరిగింది ప్రతి ఇంటికి రాష్ట్ర ప్రభుత్వం నుండి అందిన లబ్ది గురించి వివరిస్తూ ప్రజా ప్రభుత్వానికి ప్రజలంతా మద్దతుగా నిలవాలని కోరడం జరిగింది జగనన్నకు తోడు గా నిలబడి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని పిలుపునివ్వడం జరి గింది మరి ముఖ్యంగా మన నియోజకవర్గ శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి నేతృత్వంలో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టుకోవడం జరిగి ందని అందులో వాహనదారుల సౌలభ్యం కోసం పట్టణ ప్రాంతంలో ఆర్టీవో కార్యాలయాన్ని తీసుకుని రావడం జరిగిందని అదేవిధంగా రైతులకు వోల్టేజ్ సమస్య లేకుండా ఉండడానికి అనేక సబ్స్టేషన్లు ఏర్పా టు చేయడం జరిగిందని డివిజనల్ కార్యాలయాన్ని కూడా రైతులుకి అందుబాటులోకి తెచ్చి పుంగనూరులో నెలకొల్పడం జరిగిందన్నారు ఎన్నో ఏళ్లుగా పట్టణ ప్రాంతంలో ఇండ్లపై చేతిక తగిలే విధంగా ఉన్న విద్యుత్తు లైన్లను తొలగించడం జరిగిందన్నారు ప్రజా పక్షాన ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరిస్తూ పనిచేస్తున్న రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి 2024 ఎన్నికల్లో ప్రజలంతా ఏకపక్షంగా నిలబడి ఓటు వేయాలని కోరుతున్నాం అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు గంగారపు జయరాం పట్టణ సచివాలయాల కన్వీనర్ వరద రెడ్డి వైస్ చైర్మన్లు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో హరిద్వారం పీఠం స్వామీజీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వా మిని శుక్రవారం హరిద్వార పీఠం సూర్య చంద్ర స్వామీజీ దర్శిం చుకు న్నారు. ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీని వాసులు ఈయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధి వద్ద శేష వస్త్రంతో సత్కరించి స్వామి, అమ్మవార్ల తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు శ్రీనివాస శర్మ, హేమంత్ కుమార్, జోష్ శర్మ, శివకుమార్ శర్మ తదితరులు పాల్గొన్నారు..

ఏఐటీయుసి జిల్లా మహాసభలు

జయప్రదం చేయండి

- జ్యోతిరావు పూలె విగ్రహం వద్ద ఆటో యూనియన్ ఆధ్వర్యంలో కరపత్రాల ఆవిష్కరణ

విశాలాంధ్ర – తిరుపతి : తిరుపతి ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వ ర్యంలో తిరుపతి బాలాజీ కాలనీలో గల జ్యోతిరావు పూలే గారి విగ్రహం వద్ద ఏఐటియుసి జిల్లా మహాసభల కరపత్రాలను విడుదల చేసి పంచడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటి యుసి తిరుపతి నగర ప్రధాన కార్యదర్శి ఎన్ డి రవి ..ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ శివ. లు హాజరై ప్రసంగించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐటియుసి జిల్లా ప్రథమ మహాసభలు శ్రీకాళ హస్తిలో ఈనెల 17, 18, 19 తేదీల్లో మూడు రోజులు జరుగుతు న్నాయని. ఈ మహాసభల ప్రారంభ సందర్భంగా 17వ తేదీ ఆదివారం పెద్ద ఎత్తున భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ మహా సభల్లో ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాట కార్యక్రమాలకు రూపకల్పన జరుగుతుందని ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఈ చలానాలు రద్దు చేయాలని నైపుణ్యం ఆధారంగా డ్రైవింగ్ లైసెన్సులు మంజూరు చేయా లని తిరుపతి నగరంలో ప్రధానంగా కూడలలో ఆటో స్టాం డ్లు ఏర్పాటు చేసుకోవడానికి స్థలాలు చూపెట్టాలని ఇంకా ప్రభుత్వ నూతన ట్రాన్స్ పోర్ట్ విధానం వల్ల ఆటో కార్మికులపై భారాలు పడుతున్నాయని ఈ అంశాలన్నింటిపై జిల్లా మహాసభలో చర్చిం చడం జరుగుతుందని.ఈ మహాసభలు జయప్రదానికి తిరుపతి నగరంలో ఉన్న ఆటో కార్మికు లందరూ పెద్ద ఎత్తున కదలి రావాలి అని వారు పిలుపునిచ్చారు.ఇంకా ఈ కార్యక్రమంలో ఆటో యూని యన్ తిరుపతి నగర అధ్యక్ష కార్య దర్శు లు సురేష్ వెంకటేష్ ప్రమీల పార్వతి మురుగన్ గోవిందు మణ కంఠ సతీష్ శ్రీధర్ వాసు వాణి రఫీ బాల నాగరాజు మరియు నాయకులు పాల్గొన్నారు.